జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ | మంగళవారం 21 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 289 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఇవేమి ఎండలు రా బాబు



సాధారణంకన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు

. ఇక అర్బన్ హీట్ ఐలాండ్ తో నగరాలు నిప్పుల కొలిమిలా మారుతున్నాయి

ఎండలకు తోడుగా కాలుష్యం, కాంక్రీట్ జంగిల్స్ విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాలతో నగరాల్లో రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు




## ఢిల్లీకి హరీశ్‌రావు బృందం..

## కాళేశ్వరం కమిషన్‌పై న్యాయపరమైన చర్చలు

- కాళేశ్వరంపై ఎల్లుండి తెలంగాణ హైకోర్టులో తీర్పు రానుంది.
- పార్టీ ఫిరాయింపుల కేసు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ త్రిసభ్య బృందం చర్చించనుంది.

# తమిళనాడు అభివృద్ధి ఎన్డీయేతోనే




- నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది
- భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది
- తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు.
- ఏపీ సీఎం చంద్రబాబు

**కోయంబత్తూరు:**

ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు. “ఇప్పటికీ చిత్తూరు, తిరుపతి పరిసరాల్లో తమిళమే మాట్లాడతారు. నా వివాహం కూడా చెన్నైలోనే జరిగింది. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. - మిగతా3లో

## బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే

- తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్
- అవినీతి కారణంగా ఏఐఏడీఎంకే బీజేపీకి లొంగిపోయింది
- తమిళ సంస్కృతి, భాషను కాపాడేందుకు డీఎంకే
- కాంగ్రెస్ కట్టుబడి ఉన్నాయని వ్యాఖ్య
- మణిపూర్ ఉద్రిక్తతలపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు



## 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్

- కొరియా మధ్య వాణిజ్యం : మోదీ
- భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- “భారత్-కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది
- 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం.





## వచ్చే 4,5 రోజులు నిప్పుల కొలిమే

- ఆ రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు: ఐఎండీ హెచ్చరిక
- ఏప్రిల్ 25 వరకు దేశంలో తీవ్ర వడగాల్పులు
- ఆ రాష్ట్రాల్లో మాత్రం వడగళ్ల వానలు!

# నిరుపయోగంగా ఎకో టూరిజం ప్రాజెక్టు




- అరకు పర్యాటకంలో నిర్వహణ లోపాలు
- అరకులో రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఎకో టూరిజం ప్రాజెక్టు
- నిర్వహణ లోపంతో గుబురు పొదలతో దర్శనమిస్తున్న ఉద్యానవన ప్రదేశం
- అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు
- నిర్లక్ష్యానికి గురైన ఎకో టూరిజం ప్రాజెక్టు

**అమరావతి**

ఆంధ్ర ఊటీ అరకులోయ అంటేనే పర్యాటక స్వర్గధామం. కానీ సుమారు రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఎకో టూరిజం ప్రాజెక్టు ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఫలితంగా అరకులోయ వంటి సుందరమైన ప్రదేశాన్ని సందర్శించుకునే పర్యాటకులు ఆహ్లాదం పొందేందుకు వీలు లేకుండా పోయింది. ఎకో టూరిజం ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేయడం వల్ల పరిస్థితి ఈ విధంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. పూల మొక్కలతో చూడ చక్కగా ఏర్పాటు చేసిన నర్సరీ నేడు పొదలతో నిండిపోవడం గమనార్హం. అరకులోయలో రిసార్ట్సులు, ప్రైవేటు లాడ్జిలు, అంతేకాకుండా ప్రభుత్వ అతిథి గృహాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ డిమాండ్?ను దృష్టిలో ఉంచుకునిఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఎకో టూరిజం ప్రాజెక్టు ద్వారా ఆదాయం పొందాలనే ఉద్దేశంతో అరకులోయలోని అటవీ శాఖ కార్యాలయం ఆవరణలో రూ.50 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను రెండేళ్ల క్రితం చేపట్టగా ఇప్పుడు అవి నిర్లక్ష్యానికి గురవడం బాధాకరం. పర్యాటకులు



## తల్లి, చెల్లి, బాబాయ్ జగన్‌కు ఎవరైనా ఒకటే

- మంత్రి నిమ్మల రామానాయుడు
- జగన్ క్రిమినల్ రాజకీయాలపై ఆ పార్టీ కార్యకర్తలు ఆలోచించాలని చెప్పిన మంత్రి నిమ్మల రామానాయుడు
- తన ధన దాహానికి, అధికార దాహానికి ఎవరు అడ్డొచ్చినా జగన్ తట్టుకోలేరని విమర్శ

**అమరావతి**

పాము తన గుడ్లును తానే చంపుకు తిన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహారం ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. తన ధనదాహం, అధికార దాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని అన్నారు. జగన్ క్రిమినల్ - మిగతా3లో



## రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

- ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సిన రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం
- ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారుల వెల్లడి



## లారక్ ద్వీపానికి దూరంగా ఉండండి

- ఇరాన్ దాడుల వేళ భారతీయ నౌకలకు ఇండియన్ నేవీ అడ్వైజరీ
- హర్మూజ్ జలసంధిలో రెండు భారతీయ నౌకలపై ఇరాన్ కాల్పులు
- ఈ నేపథ్యంలో ఇండియన్ ట్యాంకర్లకు రక్షణగా రంగంలోకి దిగిన నేవీ



## అమెరికాతో రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు

- దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోంది
- కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత ఫిర్యాదులు ఎదురయ్యాయి
- ఇరాన్ విదేశాంగ ప్రతినిధి

వివరాలు 2లో..

# బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే

తమిళనాడులోని అన్నాడీఎంకే అవినీతి కారణంగా బీజేపీకి లొంగిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం ఆ పార్టీ తమిళనాడులోకి బీజేపీ ప్రవేశానికి వాహనంలా మారిందని విమర్శించారు. మరికొద్ది రోజుల్లో రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ కన్యాకుమారిలో జరిగిన సభలో పాల్గొన్న రాహుల్, బీజేపీ–అన్నాడీఎంకేపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, ద్రవిడ సిద్ధాంతాన్ని ఆర్ఎస్ఎస్ ద్వేషిస్తోందని, అదే తమిళనాడుపై పాలన సాధించాలనే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ప్రతి రాష్ట్రానికి సొంత స్వరూపం, సంస్కృతి, భాష ఉంటాయని గుర్తుచేసిన ఆయన, ఆ రాష్ట్ర ప్రజలే తమ రాష్ట్రాన్ని పాలించాలి అన్నది కాంగ్రెస్ సిద్ధాంతమని తెలిపారు. బీజేపీ మాత్రం ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే చరిత్ర అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు.

ఇది భారతదేశంలోని విభిన్నతను దెబ్బతీసే ప్రయత్నమని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడు ప్రజలే తమ రాష్ట్రాన్ని పాలించాలని, దిల్లీ నుంచి నియంత్రణ ఉండకూడదని స్పష్టం చేశారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభావంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడుపై నియంత్రణ సాధించాలనుకున్నారని ఆరోపించారు. ఆ క్రమంలో ఏఐఏడీఎంకే నాయకుడు పళనిస్వామి ద్వారా రాష్ట్రాన్ని ప్రభావితం చేయాలని ప్రయత్నించారని పేర్కొన్నారు.

**అగ్నికి ఆహుతి చేశారంటూ ఆరోపణలు**

తమిళ భాష, సంస్కృతి, చరిత్రను కాపాడేందుకు డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు కట్టుబడి ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే పోరాటంలో ఈ



కూటమి ముందుంటుందని చెప్పారు. అదే సమయంలో, మణిపూర్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మణిపుర్?లో శాంతియుత పరిస్థితులను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని అగ్నికి ఆహుతి చేశారని ఆరోపించారు. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ గృహయుద్ధ వాతావరణం కొనసాగుతోందని అ్ననారు.

మణిపూర్‌లో ఇటీవల జరిగిన దాడిలో ఐదేళ్ల బాలుడు, ఐదు నెలల శిశువు మృతి చెందడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపిందని తెలిపారు. ఈ ఘటనల అనంతరం అక్కడి పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయని, ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారని చెప్పారు. భద్రతా దళాలు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి టియర్ గ్యాస్, స్మోక్ బాంబులను ఉపయోగించాల్సి వచ్చిందని వివరించారు. మణిపూర్‌లో హింస 2023 మే 3న ప్రారంభమైందని గుర్తుచేసిన రాహుల్ గాంధీ, మెయితీ, కుకీ సముదాయాల మధ్య జరిగిన ఘర్షణలు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, ప్రజల నిరాశ్రయత్వం వంటి సమస్యలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. ఈ పరిణామాలను తమిళనాడుతో పోల్చుతూ, బీజేపీ దేశంలోని రాష్ట్రాలను దిల్లీ నుంచి నియంత్రించాలనే ఉద్దేశంతో పనిచేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ అధికారాన్ని కైవసం చేసుకుని, రాష్ట్రాలను కేంద్రం నుంచి నడపాలని బీజేపీ ప్రయత్నిస్తోంది" అని అన్నారు. ఏఐఏడీఎంకే గతంలో తమిళనాడులో కీలక పాత్ర పోషించిన పార్టీ అని, ప్రజల అభివృద్ధికి ఎంతో సేవ చేసిందని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ పార్టీ తన స్వరూపాన్ని కోల్పోయి, బీజేపీ చేతుల్లో ఒక సాధనంగా మారిపోయిందని విమర్శించారు. అవినీతి కారణంగా ఆ పార్టీ నాయకత్వం పూర్తిగా లొంగిపోయిందని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రతి రాష్ట్రానికి సొంత గుర్తింపు ఉండాలని, ఆ గుర్తింపును కాపాడటం చాలా ముఖ్యమని రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ మాత్రం అన్ని సంస్కృతులను ఒకే రూపంలోకి తీసుకురావాలని చూస్తోందని విమర్శించారు. ఇది దేశ ఐక్యతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఏప్రిల్ 23న ఒక్క దశలో పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ప్రధానంగా డీఎంకే ఆధ్వర్యంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ మధ్య పోటీ ఉండనుంది. ఈ కూటమిలో బీజేపీ, పీఎంకే వంటి పార్టీలు భాగస్వామ్యంగా ఉన్నాయి.

# 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్

భౌగోళిక రాజకీయ అస్థిరతల దృష్ట్యా, పెరుగుతున్న వాణిజ్య అంతరాయాల నేపథ్యంలో భారత్– దక్షిణ కొరియాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న జజుూూ (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) చర్చలు ప్రారంభించడానికి అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్‌ల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం కలిసి పనిచేయాలని కూడా ఇరుపక్షాలు తీర్మానించాయి. మూడురోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో ప్రధాని మోదీ దిల్లీలో సమావేశమయ్యారు. సెమీ కండక్టర్ల తయారీ, రక్షణ రంగం, హరిత ఇంధనం, సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం వంటి అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు.

భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన అనేవి ఇరు దేశాల డీఎన్ఏలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చల అనంతరం మీడియా సమావేశంలో మట్లాడిన ప్రధాని, భారత్–దక్షిణ కొరియా మైత్రి ప్రపంచానికి శాంతి, స్థిరత్వ సందేశాన్ని ఇస్తుందని మోదీ అన్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సమగ్ర వృద్ధి కోసం ఇరు దేశాలు ఒకే విధమైన దృక్పథాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో ఇరు దేశాల బంధం మరింత క్రియాశీలకంగా మారిందని వివరించారు. ప్రతి రంగంలోనూ కొత్త అవకాశాలను అందిపుచ్చు కుంటూ రెండు దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని మోదీ స్పష్టం చేశారు.



"భారత్–కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. రెండు దేశాల మధ్య ఆర్థికపరమైన లావాదేవీలను సులభతరం చేసేందుకు భారత్–కొరియా ఫైనాన్షియల్ ఫోరమ్‌ను ప్రారంభించాం. వ్యాపార సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఒక పారిశ్రామిక సహకార కమిటీని ఏర్పాటు చేశాం. కీలకమైన సాంకేతికత, సరఫరా గొలుసుల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఆర్థిక భద్రతా చర్చలకు శ్రీకారం చుడుతున్నాం. కొరియన్ కంపెనీలు, ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారత్‌లో ప్రవేశించడాన్ని సులభతరం చేయడానికి కొరియన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేస్తాం. వచ్చే ఏడాది కాలంలో భారత్–కొరియా వాణిజ్య ఒప్పందాన్ని అప్‌గ్రేడ్ చేస్తాం." ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రస్తుతం అమల్లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పునరుద్ధరించే అంశంపై భారత్– కొరియా చర్చలు జరిపినట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్? తెలిపారు. కొరియా వాణిజ్య మంత్రి యో హాన్–కూతో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందంపై చర్చించినట్లు వివరించారు. "భారత్–కొరియా జజుూూ (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) ఉన్నతీకరణ చర్చలను తిరిగి ప్రారంభం, పునరుద్ధరించే మార్గాలపై మాట్లాడం. అలాగే పారిశ్రామిక సహకారం, హరిత ఇంధనం, డిజిటల్ వాణిజ్య రంగాల్లో మరింత లోతైన సహకారానికి గల అవకాశాలపై చర్చించాం" అని గోయల్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 2010 జనవరిలో అమల్లోకి వచ్చిన జజుూూ ఒప్పందంపై ఇరు దేశాలు దృష్టి సారించాయి. ఇప్పటివరకు దీనికి సంబంధించి 10కి పైగా సమీక్షా సమావేశాలు జరిగాయి. ఉక్కు, బియ్యం, రొయ్యల వంటి కొన్ని ఉత్పత్తుల ఎగుమతులను పెంచే ఉద్దేశంతో దక్షిణ కొరియా మార్కెట్‌లో ఈ ఉత్పత్తుల విస్తరణకు అవకాశం ఇవ్వాలని భారత్ గతంలో కోరింది. కొరియా సంస్థలు భారతీయ ఉక్కును కొనుగోలు చేయకపోవడం వంటి సమస్యలను కూడా భారత్ ప్రస్తావించింది.

**దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం**

అంతకుముందు మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు లీ జే మ్యుంగ్, ఆయన భార్య కిమ్ హీ క్యుంగ్‌లకు సాదర స్వాగతం పలికారు. అనంతరం లీ సైనిక గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత రాజ్‌ఘాట్‌కు వెళ్లిన జాతిపిత మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు. గాంధీజీ విగ్రహానికి పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అక్కడ ఉన్న సందర్శకుల పుస్తకంలో లీ తన సందేశాన్ని రాసి సంతకం చేశారు. ఎనిమిదేళ్ల తర్వాత దక్షిణ కొరియా దేశాధినేత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

# రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభం కావాల్సిన రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద ఎత్తున పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. అగ్నిమాపక సిబ్బంది పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు శ్రమిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం రిఫైనరీలోని క్రూడ్ డిస్టిలేషన్ యూనిట్‌లో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. మంగళవారం ప్రధాని మోదీ అక్కడ పర్యటించి రిఫైనరీని ప్రారంభించాల్సి ఉండటంతో అక్కడ వేల మంది పోలీసులు మోహరించారు. ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా సోమవారం సాయంత్రం రిఫైనరీని సందర్శించనున్నారని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని, అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టంపై అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు.



**2013లో సోనియాగాంధీ ఈ రిఫైనరీకి శంకుస్థాపన**

బలోత్రాలోని ఈ రిఫైనరీని దేశపు తొలి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ–కమ్–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌గా తీర్చిదిద్దారు. హిందుస్థాన్ పెట్రోలియం, రాజస్థాన్ ప్రభుత్వం మధ్య జాయింట్ వెంచర్‌గా ఇది ఏర్పాటైంది. రాజస్థాన్‌లో అశోక్ గహ్లోత్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో 2013లో సోనియాగాంధీ ఈ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. అప్పుడు ప్రాజెక్ట్ వ్యయం రూ.43,129కోట్లు. అనంతరం జనవరి 16, 2018లో నరేంద్ర మోదీ ప్రభుత్వం దీనిని రీలాంచ్ చేసింది. ఈ మొత్తాన్ని రూ.79,459 కోట్లకు సవరించి ఈ ప్రాజెక్ట్ చేపట్టారు.

**దేశంలోని అతిపెద్ద అనుసంధానిత రిఫైనరీ– పెట్రో రసాయనాల కాంప్లెక్స్‌ల్లో ఒకటి!**

4,400 ఎకరాల్లో విస్తరించిన ఈ రిఫైనరీలో ఇంధనంతో పాటు భారీగా పెట్రోకెమికల్ ఉత్పత్తులను తయారు చేస్తారు. ప్లాస్టిక్, వ్యవసాయ పైపులు, ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు, ఆటో విడిభాగాలు, సింథటిక్ ఫైబర్, వైద్య పరికరాలు, పెయింట్లు, డిటర్జెంట్ల తయారీకి ఇక్కడ తయారయ్యే పెట్రోకెమికల్స్ ఉపయోగపడతాయి. ఇది మంగళవారం అందుబాటులోకి వస్తే దేశంలోని అతిపెద్ద అనుసంధానిత రిఫైనరీ– పెట్రో రసాయనాల కాంప్లెక్స్‌ల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వార్షిక సామర్థ్యం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా ఇందులో పెట్రోరసాయనాల ఉత్పత్తుల సామర్థ్యం 2.4 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది.

**రిఫైనరీ ప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఆందోళన**

మరోవైపు రిఫైనరీలో జరిగిన అగ్నిప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రిఫైనరీ రాజస్థానీయులందరికీ గర్వకారణమైన ప్రాజెక్ట్ అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఈ ప్రాజెక్ట్?ను ప్రారంభించనున్న తరుణంలో ప్రమాదం జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారందరూ సురక్షితంగా ఉండాలని గహ్లోత్? ఆకాంక్షించారు.

**ప్రధాని మోదీ పర్యటనకు సన్నాహాలు**

ఇదిలా ఉండగా ప్రధాని మోదీ పచ్‌పద్రలో రిఫైనరీని ప్రారంభించి బహిరంగ సభలో ప్రసంగించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ముగ్గురు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్స్ (డీఐజీలు), 12 మంది సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీలు), సుమారు 5,000 మంది పోలీస్? సిబ్బందిని మోహరించనున్నారు.

**వేదిక వద్ద 100కు పైగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు**

రిఫైనరీ ప్రారంభోత్సవానికి హాజరయ్యే ప్రజలు సౌకర్యవంతంగా ఉండేందుకు విస్తృత ఏర్పాట్లు చేశామని జోధ్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ) సత్యేంద్ర సింగ్ తెలిపారు. "వివిధ జిల్లాలను కలుపుతూ ఆరు వేర్వేరు మార్గాల్లో పార్కింగ్ సౌకర్యాలు కల్పించాం. వాహనాల రద్దీని నియంత్రించేందుకు ట్రాఫిక్ మళ్లింపులు కూడా అమలు చేశాం" అని ఆయన అన్నారు. కార్యక్రమ వేదిక వద్ద కార్యక లాపాలను పర్యవేక్షించేందుకు 100కు పైగా సీసీటీవీ కెమెరా లను ఏర్పాటు చేసినట్లు ఐజీపీ సత్యేంద్ర సింగ్ తెలిపారు.

## వచ్చే 4,5 రోజులు నిప్పుల కొలిమే

దేశంలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. కాగా రానున్న నాలుగైదు రోజుల పాటు దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు (హీట్ వేవ్స్) వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సోమవారం తెలిపింది. ముఖ్యంగా ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 25 మధ్య వివిధ తేదీల్లో హరియాణా, చండీగఢ్, దిల్లీ, పంజాబ్, తూర్పు రాజస్థాన్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్, మధ్యప్రదేశ్, గంగానది పరివాహక పశ్చిమ బంగాల్, ఝార్ఖండ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో, తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. "ఏప్రిల్ 20–26 మధ్య గంగా పరివాహక పశ్చిమ బంగాల్; ఏప్రిల్ 20–22 మధ్య తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్; ఏప్రిల్ 20–24 మధ్య కేరళ, మాహే, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం, యానాం; ఏప్రిల్ 24, 25 తేదీల్లో గుజరాత్ తీర ప్రాంతాల్లో ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని" ఐఎండీ తెలిపింది. ఏప్రిల్ 20, 21 తేదీల్లో హరియాణా, చండీగఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాల్లోనూ, ఏప్రిల్ 20న ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 20–22 మధ్య ఒడిశాలో రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని ఐఎండీ వెల్లడించింది.

**ఉరుములతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు**

మరోవైపు సోమవారం నాడు దక్షిణ, మధ్య, తూర్పు, వాయువ్య భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. అలాగే సోమవారం– మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**ఈశాన్య రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు**

ఇక ఈశాన్య రాష్ట్రాల విషయానికి వస్తే, అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో ఏప్రిల్ 23 వరకు ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. కొన్ని చోట్ల మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిపిస్తాయని పేర్కొంది. అదే విధంగా నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపురల్లోనూ ఏప్రిల్ 22 వరకు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది. ఐఎండీ ప్రకారం, అరుణాచల్ ప్రదేశ్‌లో ఏప్రిల్ 20, 21 తేదీల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కావచ్చని, రవాణా సౌకర్యాలకు కూడా అంతరాయం కలగవచ్చని పేర్కొంది. అంతేకాదు స్థానికంగా వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని కొండ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇక దేశంలోని ఇతర ప్రాంతాల విషయానికి వస్తే, పశ్చిమ హిమాలయ ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో హిమపాతం, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వెస్టర్న్ డిస్టర్బెన్సెస్, చక్రవాత పరిభ్రమణాల వంటి వివిధ వాతావరణ పరిస్థితులు ప్రస్తుతం దేశవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయని ఐఎండీ తెలిపింది.

**వేసవిలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

వేసవి ఎండలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో చిన్నపిల్లలు, వృద్ధులు సహా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లడం మంచిది కాదని చెబుతున్నారు. ఎందుకంటే ఆ సమయంలో సన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చెమట రాకపోవడం, తీవ్రమైన అలసట, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. సన్ స్ట్రోక్ బ్రెయిన్‌పై ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తున్నారు.

## 'లారక్ ద్వీపానికి దూరంగా ఉండండి'

పర్షియన్ గల్ఫ్? ప్రాంతంలోని భారతీయ చమురు నౌకలకు తాజాగా ఇండియన్ నేవీ అడ్వైజరీ జారీ చేసింది. భద్రతా కారణాల రీత్యా లారక్ ద్వీపం పరిసరాలకు దూరంగా ఉండాలని సూచించింది. భారత నౌకాదళం ఆదేశించినప్పుడు మాత్రమే ప్రయాణించాలని సూచించింది. ఏప్రిల్? 18న ఇరాన్?కు చెందిన ఇస్లామిక్? రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్? (ఐఆర్?జీసీ) రెండు భారతీయ నౌకలపై కాల్పులు జరిపిన నేపథ్యంలో, భారత నౌకాదళం తాజాగా ఈ అడ్వైజరీ జారీ చేసింది. మరోవైపు హర్మూజ్ జలసంధి వద్ద భారత నౌకాదళం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. హర్మూజ్ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న అన్ని భారతీయ నౌకల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది.

**11 నౌకలు దాటాయ్**

ఇప్పటి వరకు 11 భారతీయ నౌకలు ఈ హర్మూజ్ జలసంధిని దాటాయి. ఏప్రిల్ 18న 'దేశ్ గరిమ' అనే చివరి ట్యాంకర్ ఈ జలసంధిని దాటింది. అదే రోజు 'జగ్ అర్నవ్', 'సన్మార్ హెరాల్డ్' అనే 2 భారతీయ నౌకలు ఈ జలసంధిని దాటేందుకు ప్రయత్నించగా, ఇరాన్ కాల్పులు జరపడంతో అవి వెనక్కి మళ్లాల్సి వచ్చింది. దీనితో ఈ కాల్పుల ఘటనను భారత విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి నిరసన వ్యక్తం చేసింది. కాగా, ప్రస్తుతం హర్మూజ్‌ను దాటిన 'దేశ్ గరిమ' నౌకకు అరేబియా సముద్రంలో భారత నౌకాదళం ఎస్కార్ట్ (రక్షణ) కల్పిస్తోంది. ఇది బహుశా ఏప్రిల్ 22న ముంబయికి చేరుకోవచ్చని భావిస్తున్నారు.

## అమెరికాతో రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు



అమెరికాతో జరగాల్సిన రెండో విడత చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సోమవారం ఇరాన్ స్పష్టంచేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. తదుపరి చర్చల గురించి తాము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని ఆయన స్పష్టంగా చెప్పారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి విమర్శించారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు. కాగా అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ విషయాన్ని బఘేయి ప్రస్తావిస్తూ.. అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు. ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు. మంగళవారం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో చర్చలు ఉంటాయని ట్రంప్ చెబుతున్న నేపథ్యంలో.. ఇరాన్ తాజా ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమానికి ఆనవాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..

## జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!..జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..






**వి.ఆర్.పురం ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్ననేతని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ రంగారెడ్డి, జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టం చేశారు.సోమవారం,తె.దే.పా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిఘనంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా,వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు, ఆలోచనలకు అనుగుణంగా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగేలా విద్యా, వైద్యం,పారిశ్రామిక అభివృద్ధి, లక్ష్యంగా పని చేస్తూ,సైబరాబాద్ సాంకేతికతలో ప్రపంచస్థాయి గుర్తింపు, అమరావతి రైతుల త్యాగాలకు గుర్తింపుగా అమరావతి శాశ్వతరాజధానికి చట్టబద్ధత, పోలవరం నిర్మాణం,కార్మికుల కుటుంబాల రక్షణకొరకు విశాఖఉక్కుపరిశ్రమ పటిష్టత అనేక అంశాలలో ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అండగా ఉండే 76 సంవత్సరాల నవయువకులు దేశంలోనే గొప్పనాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని, వారన్నారు. తె.దే.పా వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల సాధనకోసం నిరంతరం శ్రమిస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ యువత ఉపాధి అవకాశాలు పొందేలా చేసిన కృషీవలుడు నారా చంద్రబాబు నాయుడు,అని వారు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువస్తూ పారిశ్రామిక అభివృద్ధిద్వారా ఆర్థిక అభివృద్ధికి అడుగులు వేస్తూ విజన్ 2027 ద్వారా దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉండేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు,అడుగు జాడల్లో నడవడం అదృష్టంగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు, అభిమానులకు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు,ప్రధాన కార్యదర్శి పాయం రామారావు నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జీ బీరక సూర్య ప్రకాష్ రావు, ఎస్.టి సెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్, మైనారిటీ నాయకులు పులి సాహెబ్,బి.జె.పి నాయకులు రాంబాబు, కోట్ల శ్రీనివాసరావు ఎం.పి.టి.సి వెంకటేశ్వర రెడ్డి,జనసేనపార్టీ నాయకులు బాగుల అంజన్ రావు,యూత్ నాయకులు ముంజపు పవన్ కళ్యాణ్, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మోదుగు వెంకన్న,తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భద్రాద్రి ప్రభంజనం





**మాస్టర్స్ టీమ్ ఛాంపియన్‌షిప్ కైవసం**

**పతకాల పంట పండించిన క్రీడాకారులు**

**ఎటపాక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):**రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లో ఈ నెల 18, 19 తేదీలలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా జట్టు విశేష ప్రతిభ ప్రదర్శించి ప్రతిష్టాత్మకమైన 'మాస్టర్స్ టీమ్ ఛాంపియన్‌షిప్' ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మేరకు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి. రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పతకాల పరంపర వివిధ విభాగాల్లో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు పలు పతకాలు సాధించి జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. డి. మేఘనా చౌదరి (69 కేజీలు) కాంస్య పతకం, మామిడి భూమిక (76 కేజీలు) కాంస్య పతకం సాధించారు. మోడల్ వంశీ (66 కేజీలు) స్వర్ణ పతకం, ఎండి యాసిన్ (59 కేజీలు) కాంస్య పతకం గెలుచుకున్నారు.మాస్టర్స్--1 విభాగం:పి. రాజేష్ (83 కేజీలు) స్వర్ణ పతకం సాధించగా, బట్టు శ్రీను, బి. సామ్రాట్, జి. దివాకర్ రజత పతకాలు అందుకున్నారు. మోతిలాల్ (105 కేజీలు) కాంస్య పతకం గెలిచారు.మాస్టర్స్--2 విభాగం:కొమరెల్లి రవీందర్ రెడ్డి (93 కేజీలు), ఎం. రంగారావు (105 కేజీలు) స్వర్ణ పతకాలు సాధించారు. జె. రామకృష్ణ, కె. భవానీ శంకర్, మహంతి వెంకట కృష్ణాజీ, బి. కరుణకుమార్ రజత పతకాలు అందుకోగా, బి. శేషు, ఐ. వెంకటేశ్వరరావు కాంస్య పతకాలు గెలిచారు. మాస్టర్స్--3 & 4 విభాగం: ఎం. వెంకటకృష్ణ, డి.వి. శంకర్ రావు, మహమ్మద్ అబ్బాస్ స్వర్ణ పతకాలు సాధించగా, గొర్రె దుర్గేష్ రజత పతకం అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో సత్తా చాటి జిల్లాకు గౌరవం తీసుకువచ్చిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. మల్లేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. గ్రీన్ భద్రాద్రి సభ్యులు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు క్రీడాకారుల ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. "క్రీడాకారుల కృషి, పట్టుదలే ఈ విజయానికి కారణం. భద్రాద్రి జిల్లా క్రీడా రంగానికి ఇది మైలురాయి." అని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ప్రజా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు

- రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమం కోసం నిరంతరం పరితపించే మహోన్నత నేత
- పార్టీ శ్రేణులతో నిర్వహించిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్
- అన్నా క్యాంటీన్ వద్ద ప్రజలకు ఉచిత అన్నదానం- ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే
- ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పేదలకు అండగా ఉంటాం
- అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి- కూటమి ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉంది
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్




**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆముదాలవలస పట్టణంలో ఆనందోత్సాహాల మధ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేస్తూ సంబరాలు జరిపారు. ఈ వేడుకలక ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నా క్యాంటీన్ వద్ద నిరుపేదలకు ,కార్మికులు ,వృద్ధులు ,మహిళలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత అన్నదానం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వయంగా ఆయనే భోజనం వడ్డిస్తూ సేవాభావాన్ని ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో కలిసి నిల్చొని భోజనం చేసి ,భోజన నాణ్యతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పేదలకు అండగా ఉంటామని తెలిపారు. అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి ,కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుగట్ల విశ్వప్రసాద్, వివిధ హోదాల్లో గల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ,మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకుంటుంది.. ఎమ్మెల్యే అఖిలప్రియ

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ.......



**చాగలమర్రి , ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి న్యూస్ )** ; ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎవరు ప్రభుత్వం ఆదుకుంటుందని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని 16 మందికి 7 లక్షల 91 వేల, 825 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడు అన్సర్ భాష, నరసింహారెడ్డి, చల్ల నాగరాజు యాదవ్, జెట్టి నాగరాజు, తాసిల్దారు ఫణీంద్రుడు, ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు

## జనసేన ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు!..



**వి.ఆర్.పురం ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతిజినిది)**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిం చామని జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,స్పష్టం చేశారు. ఆదివారం నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ కోటమైసమ్మ తల్లీ,ఆలయంలో కొలువైన ఉన్న కోట మైసమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 76 వ జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 20** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్,శివ యాదవ్,తిప్పన జయరామ నాయుడు, సుధాకర్,నాగయ్య,రెడ్లదిన్నె ఖాదరయ్య,గంగరాజు, ఇటుకుల ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రీ సర్వే పై గ్రామసభ అవగాహన ర్యాలీ తహసీల్దార్ లక్ష్మీ లావణ్య




**తాళ్లపూడి, ఏప్రియల్ 20,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 5 వ దశ రీ సర్వే పై అవగాహన నిమిత్తం తాసిల్దార్ లక్ష్మీ లావణ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి ర్యాలీ చేపట్టారు . ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈ గ్రామ సభలో రీ సర్వే నందు గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియలో మీ యొక్క భూ సమస్యలు అనగా సర్వే నెంబర్లు తప్పుగా నమోదు అయి ఉండటం, ఒక సర్వే నెంబర్ ఆన్లైన్ అయి ఉండి భూమి మీద వేరే నెంబర్ లో ఉండటం, చనిపోయిన వారి పేరు మీద ఉన్న భూములు వారి కుటుంబ సభ్యులకు మ్యుటేషన్ ద్వారా పేర్లు మార్చుటకు ఇలాంటి మొదలైన సమస్యలు ఈ యొక్క రీ సర్వే నందు పరిష్కారం అవుతాయని, కావున పొలం ఉన్న రైతులు అందరూ ఈ రీ సర్వే కి సహకరించి మీ యొక్క సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామరావు,మండల సర్వేయర్ సత్యనారాయణ,వీఆర్వోసంజీవరావు,గ్రామ సర్వేయర్లు,పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి, జనసేననాయకులు తైలం బాబ్జీ,కూటమి నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నో వేకెన్సీ బోర్డులు, నో సీట్స్ అనే బోర్డులు పెట్టాలన్నదే నారా లోకేష్ ఆకాంక్ష... ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు :( ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత సోమవారం జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో సోమవారం ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత ప్రతిభ చూపిన 157 మందికి విద్యార్థినులకు రూ.8.20 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో నో వేకెన్సీ బోర్డులు, నో సీట్స్ అనే బోర్డులు పెట్టాలన్నదే మంత్రి నారా లోకేష్ ఆకాంక్ష అని ఆ దిశగా మైలవరం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇటీవల ఆకస్మిక పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కుంటముక్కల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు తరగతి గదుల్లోనే రాత్రుళ్లు నిద్రిస్తూ, మళ్ళీ అక్కడే విద్యాబోధన జరుగుతున్న విషయాన్ని స్వయంగా చూశానన్నారు.అప్పట్లో మంత్రిగా ఉన్న సమయంలో తన తండ్రి గారు ఈ పాఠశాలను శంకుస్థాపన చేసి ప్రారంభించారని, కార్యక్రమంలో నాలుగు దశాబ్దాల పాటు ఎంతమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఈ పాఠశాల శిథిలావస్థకు చేరిందన్నారు. మళ్లీ తిరిగి ఇప్పుడు పాఠశాల నిర్మాణానికి తను ప్రభుత్వానికి రూ.4కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఇందులో ఎంపీ నిధులు రూ.1.40 కోట్లు కాగా, డి.ఎం.ఎఫ్ నుంచి 2.60 కోట్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. మరో రూ.1కోటి సి.ఎస్.ఆర్ నిధులు తను వెచ్చించి రూ.5కోట్లతో పాఠశాల పునఃనిర్మాణం చేసున్నట్లు వెల్లడించారు.బాలికల విద్యను ప్రోత్సహించడం కోసం అప్పట్లో 925 మార్కులు, అంతకు పైబడి సాధించిన వారందరికీ స్కాలర్ షిప్స్ ఇస్తామని ప్రకటించానన్నారు. ఈ విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇక్కడి విద్యార్థినులు 255 మందికి 251 మంది పాస్ అయ్యి 98.8 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. గత ఏడాది 92 శాతం కంటే ఏడాది ఎక్కువ శాతం ప్రతిభ ప్రదర్శించారన్నారు. వచ్చే ఏడాది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పేదల బిడ్డలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, సౌకర్యాలు ఉండాలనే ప్రధాన లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పాఠశాల తో పాటు కొండపల్లిలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా దత్తత తీసుకొని అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టినట్లు



వెల్లడించారు. క్రీడా పరికరాల కోసం, ఇతర అవసరాలకు స్వచ్ఛందంగా సొమ్మును ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. టెన్త్ ఫలితాలు రాగానే ఆ విద్యార్థులతో కూడా ఇదే విధంగా మమేకమై ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తామన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మైలవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. విద్యార్థిని, విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవడం కోసం కష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. పిల్లలు బాగా చదువుకుని వారి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు. అంకితభావంతో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తో పాటు వారి సతీమణి శ్రీమతి శిరీష , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, జిల్లా కలెక్టరేట్ జి.లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థినులను ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరించి వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**అనంతగిరి మండలం. ఏప్రిల్ 20. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.,** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రంలో సోమవారం నాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. సోవేరి సుబ్బారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో తెలుగుదేశం పార్టీ జెండా క్రింద ఏర్పాటు చేసి 76.వ జన్మదిన వేడుకలు మండల నాయకులు .కార్యకర్తలు. అభిమానులు విధిగా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు జై చంద్రబాబు నాయుడు జై.జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేసి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు క్షేమంగా ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దేవుని దీవెనలు ఉండాలని ప్రార్థిస్తూ కోరారు. ఈ సందర్భంగా నాయకులు సుబ్బారావు. అరకు పార్లమెంట్ మహిళ ప్రతినిధి రాధిక. మండల క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్ లు మాట్లాడుతూ..ప్రియతమ నేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా లభించడం రాష్ట్ర ప్రజల అదృష్టమని నిత్యం ప్రజా సంక్షేమం.అభివృద్ధి.ప్రజల బాగు కోసం నిత్యం పోరాడే యోధుడని కొనియాడారు. నిత్య యువ్వనుడుగా



ముందుకు దూసుకుపోతున్న ఏకైక వ్యక్తి చరిత్రలో చంద్రబాబు నాయుడు ఒక్కరే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు. అరకు పార్లమెంట్ మహిళా ప్రతినిధి రాధిక. పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. మండల యూత్ అధ్యక్షుడు శ్యామ్. పార్టీ సీనియర్ నాయకులు శివ.. మొసియా రంజిత్. శంకర్రావు. మండల క్లస్టర్ ఇంచార్జ్ బాబి. ఎగువ శోభ గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షుడు శ్యామ్. పార్టీ సీనియర్ నాయకుడు చిట్టి. పార్టీ నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు విజనరీ నేడు ఉమ్మడి ఏపీని దేశంలోనే నెంబర్ వన్ గా మార్చింది





. ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు :( ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు గారి 76 వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని స్వర్ణ కన్వెన్షన్ హాల్లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, తెలుగుదేశం పార్టీ – మైలవరం నియోజకవర్గం సంయుక్త ఆధ్వర్యంలో రక్తదానం ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రక్తదానం చేస్తున్న వారిని పలుకరించారు. వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ" తెలుగు ప్రజల ఉన్నతికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గయావత్ జీవితాన్ని అంకింతం చేశారని పేర్కొన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు 75 ఏళ్ళ వయస్సులో నవ యువకునిగా కష్టపడుతున్న సీఎం చంద్రబాబు జీవన విధానం స్ఫూర్తిదాయకం. మన ఏపీకి ఇటువంటి నాయకుడు లభించడం రాష్ట్ర ప్రజల అదృష్టం. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు విజనరీ నేడు ఉమ్మడి ఏపీని దేశంలోనే నెంబర్ వన్ గా మార్చిందని,విజన్ 2020తో ఉమ్మడి ఏపీ అభివృద్ధికి బీజం వేశారన్నారు.ఇప్పుడు దాని ఫలాలను ప్రజలు అనుభవిస్తున్నారన్నారు.ఇప్పుడు అదే స్ఫూర్తితో విజన్ 2047కు అడుగులు వేస్తున్నారన్నారు.వ్యవస్థలను గాడిలో పెడుతూ అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దులుగా చేసుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతున్నారు.అమరావతి మహా నగరాన్ని నిర్మిస్తూ, ప్రజల జీవనాడి పోలవరంను పూర్తి చేస్తున్నారన్నారు. నాలుగు పర్యాయాలు, పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రిగా, పద్నాలుగేళ్ళు ప్రతిపక్ష నాయకునిగా, జాతీయ స్థాయి ప్రముఖ నాయకునిగా అంచెలంచెలుగా ఎదిగిన మహానాయకుడు మన చంద్రబాబునాయుడు క్రమశిక్షణ, ఓర్పు, పట్టుదల, కార్యదీక్ష, సమయస్ఫూర్తితో కూడిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శం. అటువంటి మహా నాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలి." అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా వెళ్లిన వారిపై చర్యలు

సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి



**ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండల కేంద్రంలోని కాలువ రోడ్డులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి సూచించారు.

## ఎండలు బాబోయ్ ఎండలు



**కోయిలకుంట్ల. ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 20** ఎర్రటి ఎండ, మండు వేసవిలో కోవెలకుంట్ల లోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న గ్రామ పంచాయతీ సర్కిల్ నందు సుమారుగా 12 మంది ప్రయాణికులు నంద్యాల బస్సు కోసము వేచి ఉన్నారు. ప్రయాణికులు బస్సును నిలిపేందుకు చెయ్యి ఎత్తినచో డ్రైవర్ నిర్లక్ష్యం వలన బస్సును నిలబెట్టకుండా వెళ్లిపోయాడు. ఆ విధంగా చూస్తే ఆ బస్సులో ఖాళీ సీట్లు కూడా దండిగా ఉన్నాయి.డిఎం గారు ఈ బస్సు డ్రైవర్ పై మీకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## డాక్టర్ బైరి నరేష్ ను సన్మానించిన అంబేద్కర్ యువజన సేవా సమితి



గుంతకల్లు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): మూఢనమ్మకాల నిర్మూలన కోసం తెలుగు రాష్ట్రాలలో ప్రజలను చైతన్యం పరుస్తున్న, సోషల్ మీడియా స్టార్ట్ మూఢనమ్మ కాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో గుంతకల్లు పట్టణంలోని బెంచ్ కొట్టాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సమితి నాయకులు, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత పామయ్య, ధనుంజయ, శాంతి రాణి ఆహ్వానం మేరకు డాక్టర్ బైరి నరేష్ బెంచ్ కొట్టాల కు విచ్చేసి అక్కడ ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భైరి నరేష్ మాట్లాడుతూ భారతదేశంలో, పేదల కోసం అట్టడుగు వర్గాల కోసం వారి ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసిన మానవతా వాదులైన మహనీయులు గౌతమ బుద్ధుడు, మహాత్మ జ్యోతిబాపూలే, పెరియర్ రామస్వామి నాయకర్, నారాయణ గురు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, లాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వారి ఆశయాలను కొనసాగిద్దాం అని ప్రజలకు తెలియపర చి ,గౌతమ బుద్ధుని బోధనలు, విశ్వవ్యాప్తికి అందించాలని బుద్ధిని మార్గం సన్మార్గంలో నడవాలని, మూఢనమ్మకాల నిర్మూలన జరగాలని ప్రతి ఒక్కరూ బుద్ధుడి బోధన లను, మహాత్మా జ్యోతిబా పూలే, పెరియర్ రామస్వామి నాయకర్ , నారాయణ గురు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, వారి ఆలోచనలను, విశ్వవ్యాప్తికి తెలియజేయాలని కోరుకుం టూ అందరూ కలిసి ఆ మహనీయుల బాటలో నడవాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యువజన సేవా సమితి నాయకులు బైరి నరేష్ కు శాలువాలు, పూల మాలలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు శంకర్, రాజాశేఖర్, వీరేష్, రాజారత్నం, బుజ్జి, మోహన్ అమర్నాథ్, తోక భారతి తదితర సభ్యులు పాల్గొన్నారు

## చెర్లోపల్లి లో రోడ్డు వెంబడి వృథాగా పారుతున్న సాయిబాబా నీరు

**కంబదూరు, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల పరిధిలోనే చెర్లోపల్లి గ్రామంలో సాయిబాబా నీరు వృథాగా పారుతుంది ఇలా వృథాగా పోవడం వలన వలన రోడ్డు వెంబడి వాహనదారులు పాదాచారులు ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్డు వెంబడి పాచి పట్టడం వలన అదుపుతప్పితే అధోగతే అన్న పరిస్థితి ఏర్పడింది విద్యుత్ స్తంభానికి ఆనుకుని ఉన్న నల్లిలో గతంలో నీరు రాకపోవడం వలన అక్కడ గుంత తీయడం జరిగింది.ఆ గుంతను అలాగే వదిలేయడం వలన సాయిబాబా నీరు విచ్చలవిడిగా రుత అవుతుందని గ్రామస్తులు వాపోయారు. వేసవిలో గుక్కెడు నీటి కోసం ప్రజలు నానా అవస్థలు పడుతుంటే ఈ గ్రామంలో మాత్రం ఇలా వృథా కావడం చాలా దారుణం కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీరు వృథా కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయమై సంబంధిత



వాటర్ మాన్ గంగన్న కు ఫోన్ ద్వారా వివరణ కోరాలని ఫోన్ చేసిన స్పందించలేదు..

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు. ఆళ్లగడ్డ

**ఆళ్లగడ్డ (ప్రతినిధి) ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 20 శిరివెళ్ళ లో ఘనంగా సీఎం చంద్రబాబు** జన్మదిన వేడుకలు చంద్రబాబు నాయకత్వాన్ని కొనియాడిన యామ గురప్ప శిరివెళ్ళ:మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సీనియర్ నేత మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి నేతలతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొంటూ నారా చంద్రబాబు నాయుడుకు బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోందని ప్రజా సంక్షేమం పట్ల ఆయన కట్టుబాటును కొనియాడారు. పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషి , తన అనుభవంతో స్థానిక నాయకత్వాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చే విధానం ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని



గురప్ప అందరికీ పిలుపునిచ్చారు.ఈ వేడుకలకు స్థానిక టీడీపీ నేతలు సగ్గేల నాగ లింగమయ్య పెద్దరాజులు బ్రహ్మయ్య సల్లా గోపాల్ యామ కృష్ణ లింగమయ్య పార్టీ కార్యకర్తలు భాష , మద్దిలేటి గౌడ్ పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు.

# మహిళలు, బాల బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం

## ప్రతి మహిళ సెల్ఫోన్లో శక్తి యాప్ శ్రీ రక్ష యాప్లు డౌన్లోడ్ చేసుకోవాలి

## అనంతపురం జిల్లా ఐపీఎస్ పీ.జగదీష్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు





**గుంతకల్లు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** మహిళలు శక్తి యాప్, శ్రీరక్ష యాప్పు డౌన్లోడ్ చేసుకోవాలని ప్రతి మహిళ సెల్ఫోన్లో యాప్ ఉండాలని అనంతపురం జిల్లా ఐపీఎస్ పీ జగదీష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక నామాల సేటు ఫంక్షన్ హాల్ లో మహిళలు మరియు బాలబాలికలు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా ఐపీఎస్ పీ జగదీష్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ శక్తి యాప్ అనేది ఒక బాడీగార్డ్ లాగా అన్నలాగా తమ్ముని లాగా గన్మెన్ లాగా మహిళ లకు పనిచేస్తుందని అన్నారు. ప్రతి మహిళ వారి సెల్ఫోన్లో శక్తియపు, అనంతపురం జిల్లా పోలీసులు శ్రీరక్ష యాప్ ను ఐపీఎస్ జగదీష్ ప్రవేశపెట్టా రని అన్నారు. మహిళలపై వరకట్టపు వేధింపులు గృహ హింస వేధింపులు భర్త నుండి భార్య వేధింపులు పడడం బాల్య వివాహాలు రద్దు పర చిన కూడా అలాగే పల్లెల్లో జరుగుతున్నాయి అని అందుకనే అంగన్వాడీ వారితో అలాగే ఆశ వర్కర్లతో గుడ్ టచ్ బాడ్ టచ్ అవగాహన చేపిస్తున్నామని అన్నారు. అర్ధరాత్రి సమయంలో మహి ళలు ఒంటరిగా వస్తున్నప్పు డు కొంతమంది పోకిరి ల వారి నుంచి తప్పించుకునే కు ఈ యాప్ ఉపయోగపడుతుంద ని పిలుపునిచ్చారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తుందని అన్నారు. డ్రగ్స్ ఎవరైనా చేస్తుంటే 1972 కు ఫోన్ చేయాలని అన్నారు. ఫోన్ యాప్ లో లోన్లు తీసుకోవద్దని ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పవద్దని అలా ఓటిపి లు చెప్పి ఇప్పటికే అనంతపురం జిల్లాలో 61 కోట్ల కాజేశారని అన్నారు. ఫోన్ యాప్ లో మోసపోకండి అని పిలుపుని చ్చారు. ఏ సమస్యలు వచ్చినా అనంతపురం జిల్లా పోలీసులకు మీ వెంటే ఉంటా మని అన్నారు. అనంతరం పట్టణంలోని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డిఎస్పి మహబూబ్ బాషా, ఆర్డిఓ శ్రీనివాస్, డీఎస్పీ శ్రీనివాస్, ఎమ్మార్వో రమాదేవి, టిడిపి గుంతకల్లు ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, బిజెపి నాయకురాలు వనకుంది విజయలక్ష్మి, వన్టౌన్ సీఐ మనోహర్, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, కసాపురం రూరల్ ఎస్సై వెంకట స్వామి, టూ టన్ ఎస్ఐ సురేష్, గుంతకల్ పోలీస్ సిబ్బంది, గుత్తి , పామిడి, వజ్రకరూరు, ఉరవకొండ, విడపనకల్లు, సీఐ లు పోలీసులు మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## దోసలుడికి గ్రామం లో చలివేంద్రం ఏర్పాటు చేసిన: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు



**గుంతకల్లు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలు మేరకు గుంతకల్లు మండలం టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి సూచన లు తో దోసలుడికి గ్రామం సంచివాలయం దగ్గర బాటసారులుకు, ప్రజలులకు ఉపయోగంగా ఉంటుంది అని భావించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ, పంచాయతీ కార్యదర్శి , సొసైటీ డెరెక్టర్ వై. సుబ్బయ్య, అసెంబ్లీ అధికార ప్రతినిధి బండారి పురుషోత్తం, గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షు లు, స్టోర్ డీలర్లు, సీనీయర్ నాయుకులు పాల్గోని చంద్రబా బు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# గంజాయి జోలికిపోతే జైలుపాలే ఎస్సై టి రామకృష్ణ

## గంజాయి కట్టడికి స్పెషల్ ఈగల్ టీంలు



**తాళ్లపూడి, ఏప్రియల్ 20,ప్రజాజ్యోతి న్యూస్** గంజాయి , డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా గంజాయి వాడకం ,రవాణా పై పోలీసుల ఉక్కుపాదం మోపారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు గంజాయి వాడకం వలన జరిగే అనర్థాలను గూర్చి యువతకు త్వరలో అవగాహన కల్పించేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. అలాగే గంజాయి అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్పెషల్ ఈగల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం లతో సమన్వయం చేసుకుంటూ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయి సేవించడం ద్వారా మెదడు మన ఆధీనంలో లేకుండా చేస్తుందని ఫలితంగా విచక్షణ కోల్పోయి ఆ మత్తులో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉంటుందన్నారు. ఇది పూర్తిగా మనిషి యొక్క జ్ఞాపకశక్తిని తగ్గించి అనారోగ్య బారిన పడేలా చేస్తుందని ముఖ్యంగా కౌమర దశలో ఉన్న యువకులు గంజాయిని తీసుకుంటే మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావం చూపి మెదడు క్షీణించి జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గంజాయి కి బానిస అవ్వడం ద్వారా విద్యా, ఉద్యోగాలపై దృష్టి సారించలేక జీవితం నాశనం చెంది రోడ్డుపాలు మరియు జైలుపాలు కాక తప్పదన్నారు. కాబట్టి యువత అంతా గంజాయికి దూరంగా ఉండాలని హెచ్చరించారు అలాగే ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు గాని, రవాణా చేస్తున్నట్లుగాని తమ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు

## మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడుజన్మదిన వేడుకలు.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 20. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం చిలకల గేడ్డ పంచాయతీ కేంద్రంలో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర ఆధ్వర్యంలో సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76.వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జేజేలు పలికారు. ఒకరికి ఒకరు నాయకులు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికీ పసుపు జెండాలతో రెపరెపలాడుతుందంటే ప్రియతమ నేత నారా చంద్రబాబునాయుడు దీక్ష పట్టుదల వల్లే నని నేడు చంద్రబాబు పాలనలో రాష్ట్రం రాష్ట్రం అభివృద్ధి పందా లో నడుస్తుందని కొన్ని ఆడారు. 76.వ సంవత్సరంలో అడుగుపెట్టిన చంద్రబాబు నాయుడుకు అనంతగిరి మండలం నాయకు లు. కార్యకర్తలు. అభిమానుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు. ఇంటిపర్తి బుజ్జిబాబు. బిడ్డ లక్ష్మణ్. బిడ్డ దేముడు. దుంబరి నాగేశ్వరరావు. సమరెడ్డి దొన్ను. మహిళా ప్రతినిధి విమల తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మోసపు ప్రకటనలు మానుకోండి--బీజేపీ

**కూనవరం ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి)** కొంతమంది వైసిపి నాయకులు పోలవరం ప్యాకేజీ తమ వల్లే వస్తుందంటూ అబద్ధపు ప్రచారం, ప్రకటనలు మానుకోవాలని భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకులు ఉయిక రత్తయ్య కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ గిరిజం నాయకులు పాయం సుందరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉండి నిర్వాసితులను మోసం చేశారని కూనవరం మీటింగ్ లో వైయస్ జగన్ ప్యాకేజీ ఇవ్వటం నా చేతిలో లేదని కేంద్రం వద్ద ఉన్నదని చెప్పి చెప్పిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. మీ నాయకులు అనంతబాబు ధనలక్ష్మీలో ఎకరానికి ఐదు లక్షల ఇప్పిస్తామని మర్చిపోయిన విషయం ఒకసారి గుర్తు తెచ్చుకోమని బిజెపి నాయకులు తెలిపారు. పోలవరం ప్యాకేజీ గురించి మీ అనంత బాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండి జగన్తో మాట్లాడారా అని ప్రశ్నించారు. నిత్యం అధికారంలో ఉన్నప్పుడు పోలవరం నిర్వహిస్తులని పట్టించుకోని వైసీపీ నాయకులు ఇప్పుడు తామే ఇప్పిచ్చినట్లు ఫోజులు కొట్టవద్దని బిజెపి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా శ్రీ మౌనమేశ్వర స్వామి రథోత్సవం



**హాలహర్వి ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి న్యూస్:-** మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామంలో వెలసిన శ్రీ మౌనమేశ్వర స్వామి రథోఉత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రంతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు.మధ్యాహ్నం నిర్ణీత శుభ ముహూర్తంలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి రథంపై అధిష్టింపజేశారు. సాయంత్రం భక్తులు నినాదాలు చేస్తూ రథాన్ని ముందుకు లాగారు. భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటూ రథంపైకి అరటిపండ్లు విసిరి భక్తిని చాటుకున్నారు. భక్తుల తాకిడితో నిట్రవట్టి గ్రామం లో కిక్కిరిసిపోయాయి.దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల కోసం గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తులకు తాగునీరు, మజ్జిగ సౌకర్యాలు కల్పించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## మహానంది లో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 20** లిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా టీడీపీ మహానంది మండలం నాయకులు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 76 వ జన్మదినం సందర్భంగా మహానంది మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానందిలో టీడీపీ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు. ఆళ్లగడ్డ



**ఆళ్లగడ్డ (ప్రతినిధి) ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 20** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని అన్న క్యాంటీన్లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వంటకాలు తయారు చేయించి స్థానిక ప్రజలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు పాల్గొని, అఖిలప్రియ గారితో కలిసి స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలప్రియ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న దూరదృష్టి నాయకుడని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తీసుకున్న ప్రతి నిర్ణయం రాష్ట్రానికి మేలుచేస్తుందని తెలిపారు.అలాగే ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం నాయకులందరూ చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

## అన్నవరం తొలి పావంచా వద్ద సీఎం చంద్రబాబు జన్మదినం సందర్బంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రత్యేక పూజలు

--పేదలకు పలు సేవా కార్యక్రమాలు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** అన్నవరం వద్ద గల ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం తొలి పావంచా వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింతగా కొనసాగాలని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడుకు స్వామివారి ఆశీస్సులు లభించి,ఆరోగ్యంగా,ఆయుష్షుతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం పేదలకు అన్నదానం, దుప్పట్లు తదితర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ),అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పర్వత సురేష్,నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,అన్నవరం టౌన్ నాయకులు వీర్ల సూరిబాబు,బొమ్మిడి సత్తిబాబు,రాజాల చిట్టిబాబు,కత్తిపూడి సొసైటీ అధ్యక్షులు గాబు కృష్ణమూర్తి,యువ నాయకులు సాదనాల లక్ష్మిబాబు,పలివెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన బ్రిడ్జ్ కోర్సు పరీక్షలు

**9వ తరగతి విద్యార్థులకు పరీక్షల నిర్వహణవార్షిక ఫలితాల్లో రాణించేందుకే ఈ కసరత్తు: ఎంఈవో సరియం రాజులు**





**ఎటపాక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న బ్రిడ్జ్ కోర్సు పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గత నెల రోజులుగా విద్యార్థులకు బోధిస్తున్న పదో తరగతి పాఠ్యాంశాలపై అవగాహనను పరీక్షించేందుకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) సరియం రాజులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు ముందస్తుగా పదో తరగతి పాఠ్యాంశాలను బోధించడం వల్ల, వారు రాబోయే వార్షిక పరీక్షల్లో ఒత్తిడికి లోనుకాకుండా అత్యధిక మార్కులు సాధించేందుకు ఈ బ్రిడ్జ్ కోర్సు ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షల తొలి రోజైన సోమవారం హిందీ పరీక్షను నిర్వహించారు. మండలంలోని అన్ని కేంద్రాల్లో పరీక్షలు సజావుగా సాగాయి. ముఖ్యంగా సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు రవి నాయక్ పర్యవేక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షకు హాజరయ్యారు. పదో తరగతి పునాదిని ఇప్పుడే బలోపేతం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని ఉపాధ్యాయ బృందం పేర్కొంది.

## దొరమామిడి ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు






**బుట్టాయగూడెం ఏప్రియల్ 20(ప్రజాజ్యోతి):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు సోమవారం మండలంలోని దొరమామిడిలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధితో ముందుకు తీసుకు వెళ్ళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులు కేక్ కటింగ్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. కూటమి ఆధ్వర్యంలో దొరమామిడి సెంటర్లో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దొరమామిడి సొసైటి ప్రెసిడెంట్ కాకర్ల చంద్ర శేఖర్,పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ మద్దిపాటి శ్రీనివాస్,జనసేన బుట్టాయగూడెం మండల ప్రెసిడెంట్ మెట్టా బుచ్చిరాజు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి జివిఎస్ఎన్ నాయుడు, ప్రధాన కార్యదర్శి మనోహర్,సొసైటి డైరెక్టర్ కోమటి పద్మరాజు గౌడ్,మాజీ ఏఎంసి డైరెక్టర్ రసూల్ ఖాన్, మాజీ సర్పంచ్ కుంజా గంగులు,కారంపూడి నరేంద్ర,తలకొండ రాంబాబు,కాలింగ్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూమా కుటుంబం అండగా ఉంటుంది...

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ........

ఆర్కే రామ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ..........




**చాగలమర్రి , ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** సీనియర్ తెలుగుదేశం నాయకుడు భూమా కుటుంబ అనుచరుడు ఆర్కే రామ్ ఇటీవల మృతి చెందడం జరిగింది. చనిపోయిన సమయానికి అందుబాటులో లేకపోవడంతో సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చాగలమర్రి కి చేరుకొని ఆర్కె రామ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎల్లవేళలా భూమా కుటుంబం అండగా ఉంటుందని కెఆర్కెరవి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈమె వెంట అన్సర్ భాష , ముల్లా అజీమ్ మాబులాల్ మౌలాలి, సయ్యద్ బషీర్ నాగుర్ బాషా తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 76 వ జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి,ఏప్రియల్ 20, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ పారదర్శకతతో కూడిన పరిపాలన, భవిష్యత్తును ముందుగానే అంచనా వేసే దూరదృష్టి వంటి విశిష్ట లక్షణాలు కలిగిన ఏకైక వ్యక్తిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆంధ్ర షుగర్స్ జేఎండి టిడిపి సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు) పేర్కొన్నారు. అన్నదేవరపేట పేట గ్రామంలో ముఖ్యమంత్రి 76వ జన్మదిన వేడుకలను కాకర్ల సత్యేంద్ర కూచిపూడి గణపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆయన ఆశయాలు, అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం నేటి తరం నాయకులకుస్ఫూర్తిదాయకమని తెలిపారు. అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించడంలో చంద్రబాబు పాత్ర కీలకమని కొనియాడారు. దేశ రాజకీయాల్లో ఆయన ఒక విజినరీ లీడర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంటమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ , ఏఎంసీ చైర్మన్ నాదెల్ల శ్రీరామ్, సూరపనేని చిన్ని,గ్లోబల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బిషప్ విలియమ్స్, కాకర్ల వంశీ, అనపర్తి ప్రసాద్ ,కైగాల శ్రీనివాస్, కాకర్ల శ్రీనివాస్,కొప్పాక కొట్నస్,కొప్పాక జవహర్,జనసేనా నాయకులు చెవ్వూరి బంగార్రాజు,రాము కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## కూనవరంలో ఘనంగా చంద్రన్న పుట్టినరోజు వేడుకలు

**రాముని సన్నిధిలో ప్రత్యేక పూజలు.. కేక్ కట్ చేసిన పార్టీ శ్రేణులు**

**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న దార్శనికుడు చంద్రబాబు**

**మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు,**







**కూనవరం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు సోమవారం కూనవరం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి మరియు విజయభాస్కర్ ఆదేశాల మేరకు మండల పార్టీ శ్రేణులు ఈ సంబరాలను ఘనంగా నిర్వహించాయి. వేడుకల్లో భాగంగా పార్టీ నాయకులు ముందుగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరున గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం కూనవరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపే గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. ఐటీ రంగానికి పునాదులు వేసి హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని, అభివృద్ధికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు గడెసుల ప్రేమ్ చంద్, మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి పాల్గొన్నారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రెటరీ మడకం చిన్ని, కోశాధికారి సోమక సత్యనారాయణ, శ్రీమంతుల సతీష్, నాయకులు బందారు శివయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు దన్నూరి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ బుచ్చిరాజు, కారం రత్తయ్య, బూతి ఇన్చార్జి ఎడ్ల వెంకటేశ్వర్లు, యూనిటీ ఇన్చార్జి దాసర నాగేశ్వరావు, చెలికాని వెంకటలక్ష్మి, సీతారామయ్య, మాజీ ఎంపీటీసీ కూర సింగయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు సర్వేశ్వరరావు, బట్టు భాస్కరరావు, చెలికాని బాలు, హెచ్ రాము, ప్రసాద్, రవికిషోర్, గ్యాస్ శీను, సూరిబాబు, పూట్టి ముత్యం తదితర పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతకల్లులో బుద్ధ విహారును సందర్శించిన డాక్టర్ బైరి నరేష్



**గుంతకల్లు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** మూఢనమ్మకాలపై తెలుగు రాష్ట్రాలలో ప్రజలను చైతన్య పరుస్తూ మార్గమ ధ్యలో గుంతకల్లులోని బుద్ధ విహారము ప్రముఖ హేతువాది, నాస్తిక సమాజ జాతీయ నాయకులు డాక్టర్ బైరి నరేష్ సందర్శించారు. బుద్ధ విహార్ వ్యవస్థాపకులు కత్తి నాగయ్య సాదరంగా ఆహ్వానించారు. సభ్యులను ఉద్దేశించి డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ సమాజంలో మంత్రాలు, తంత్రాలు అంటూ రోగాలను నయం చేస్తామని చెప్పే దొంగ బాబాలు ఎక్కువయ్యారని వారి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైన్సును నమ్మాలని,ప్రతి ఒక్కరూ బుద్ధుడు, పూలే,అంబేడ్కర్, పెరియార్ బాటలో నడవాల ని, ఆ మహనీయుల ఆశయా లకై ప్రతి ఒక్కరూ పాటుపడా లని సభ్యులకు పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి జిల్లా ఇన్చార్జ్ బైనేని శ్రీనివాస రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాసు మాదిగ, మద్దికేర నాగార్జున, కాజీపురం రాంబాబు, భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళ అధ్యక్షురాలు జింకల సరస్వతి, దేగులపాడు జయరాం, జింకల వేణుగోపాల్, షేక్ బందా నవాజ్, రైల్వే గార్డ్ కృష్ణయ్య, జయ కుమార్, గుండ్లపల్లి శాంతిరాణి, సుభాషిని, సురేంద్రబాబు, దేగులపాడు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేసిన మైనింగ్ అధికారులు



**తాళ్లపూడి, ఏప్రియల్ 20,( పజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి** మండలం ప్రక్కిలంక లో గల ఇసుక నిల్వలను సోమవారం ఏపీ మైనింగ్ జియాలజీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ప్రక్కిలంక పంచాయతీ కార్యాలయంలో ఇసుక నిల్వలపై ప్రాథమిక విచారణలో లోటు పాట్లు ఉన్నట్టు గుర్తించి అనంతరం పై అధికారులకు తెలియపరచడం జరిగిందని జియాలజి అధికారి విఘ్నేష్ తెలిపారు. దీనిపై మైనింగ్ ఏడి ఫణిభూషణ్ రెడ్డిని వివరణ కోరగా సుమారు 6000 టన్నులు అక్రమంగా ఇసుకను నిల్వ ఉన్నట్లు గుర్తించి ఇసుక నిల్వలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు

## సాక్షి కథనంపై కూనవరం టీడీపీ నేతల స్పందన

నిర్వాసితుల అంశంపై వాస్తవాలను ప్రతిబింబించలేదని వ్యాఖ్య



**కూనవరం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల అంశంపై సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని కూనవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం కూనవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ నమ్మరని స్పష్టం చేశారు. "గత వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం" గత ఐదేళ్ల కాలంలో నిర్వాసితులను పట్టించుకోని నాటి పాలకులు ఇప్పుడు ప్రజా పక్షపాతులుగా నటించడం హాస్యాస్పదమని నాయకులు విమర్శించారు. నాడు కన్నీరు.. నేడు మొసలి కన్నీరు: 2022 వరదల సమయంలో గూడు కోల్పోయి నిర్వాసితులు విలవిల్లాడుతున్నప్పుడు కనీసం పరామర్శించని నాయకులు, ఇప్పుడు నీతులు చెప్పడం "గురువింద గింజ తన నలుపు ఎరగనట్లు" ఉందని వ్యాఖ్యానించారు. నీటిమూటలైన హామీలు: నాటి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు కాకుండా పోయాయని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అవాస్తవ ప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు. నిర్వాసితుల సంక్షేమమే లక్ష్యం: టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. "గత ప్రభుత్వం నిర్వాసితులను ఓటు బ్యాంకులుగా మాత్రమే చూసింది. ప్రస్తుత ప్రభుత్వం పునరావాస ప్యాకేజీలు, పరిహారం చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత పాటిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు విశ్రమించబోం" అని నేతలు స్పష్టం చేశారు. "రాజకీయ దిగజారుడుతనానికి పరాకాష్ఠ" రాజకీయ లబ్ధి కోసమే సాక్షి పత్రిక అవాస్తవ కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించారు. ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మానుకోవాలని హెచ్చరిస్తూ, అవాస్తవాలను ప్రచారం చేసే పత్రికలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. పోలవరం నిర్వాసితుల హక్కుల కోసం తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# తెలుగు పత్రికా రంగం మంచి పరిశోధకుణ్ణి కోల్పోయింది

## మాడభూషి సంతాప సభలో ఐ జె యు నాయకులు సోమసుందర్






**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం.ఏప్రియల్ 20.** ఆంగ్ల బాషా బోధకుడిగా, పుస్తక ప్రియుడిగా రచయితగా జర్నలిజంలో పరిశోధకునిగా ఎంతో పేరు తెచ్చుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి మాడభూషి కృష్ణ ప్రసాద్ ఆకస్మిక మృతితో తెలుగు పత్రికారంగం మంచి పరిశోధకుణ్ణి కోల్పోయిందని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు దూసనపూడి సోమసుందర్ పేర్కొన్నారు. ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన మాడభూషి కృష్ణ ప్రసాద్ సంతాప సభను రసధుని ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం ఆధ్వర్యంలో పాలకొల్లు సూర్య తేజస్ నగర్ లో మాడభూషి నివాసం వద్ద సోమవారం సంతాప సభ జరిపారు. తొలుత దూసనపూడి సోమసుందర్ వంగా నరసింహారావు కృష్ణప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దూసనపూడి సోమసుందర్ మాట్లాడుతూ మాట్లాడుతూ కృష్ణ ప్రసాద్ మంచి పుస్తక ప్రియుడని ఆయన వద్ద ఎన్నో పుస్తకాలు ఉన్నాయని ఎన్నెన్నో పుస్తకాలను కొని చదివి ఎన్నో అంశాలపై వక్తగా, రచయితగా బోధకునిగా రాణించారన్నారు. జర్నలిస్టు కావాలని అనుకున్నా కృష్ణ ప్రసాద్ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా కొనసాగిన రచనలు, సాహితీ సేవలు అందించారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం జర్నలిజంలో ఎన్నో పరిశోధనలు చేశారని ఎన్నో వ్యాసాలను వ్రాసారని పత్రికా రంగులలో జర్నలిస్టులు చేయవలసిన బాధ్యతాయుతమైన పరిశోధనలను ఆయన చేశారని అన్నారు. పట్టణ నటీ నట సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు వంగా నర్సింహారావు మాట్లాడుతూ కృష్ణ ప్రసాద్ వద్ద చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థానంలో అన్నారన్నారు. శాఖా గ్రంధాలయం లో జరిగే వారోత్సవకార్యక్రమాలలో వివిద పోటీలకు గుణ నిర్నేతగా ఉండేవారన్నారు. తనకంటే ఉన్నత స్థానాలలో ఉన్న వారు కృష్ణ ప్రసాద్ సలహాలు తీసుకునే వారని ఆయన తెలిపారు. చిత్రకారుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కృష్ణ ప్రసాద్ ను కోల్పోవడం చాలా విచారకరమన్నారు. వ్యక్తిగా జీవిస్తే చనిపోయే వరకు మాత్రమే గుర్తుంటారని వ్యక్తిత్వంతో జీవిస్తే మరణానంతరం చిరస్థాయిగా గుర్తుండిపోతారని అటువంటివారిలో కృష్ణప్రసాద్ ఒకరని అన్నారు. రసదుని ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ అన్ని రంగాలలోనూ ఆరితేరిన వ్యక్తి కృష్ణ ప్రసాద్ బోధన రచన సాహితీ సేవలు అందించే వారిని అన్నారు తన ద్వారా అన్నారు. రచదుని అధ్యక్షులు కొట్టి భాస్కరావు మాట్లాడుతూ రసదుని సంస్థకు ఆయన కార్యవర్గ సభ్యునిగా 35 ఏళ్లపాటు సేవాలందించారన్నారు గ్రంధాలయానికి ఆయనకు ఉన్న అనుబంధం ఎంతో గొప్పదని గ్రంథాలయంలో ఏ పుస్తకాలు ఎక్కడ లభిస్తాయో చక్కటి గ్రహణ శక్తి ఉండేదని అన్నారు..పోలిశెట్టి క్రాంతి మాట్లాడుతూ ఆయన వద్ద పుస్తక సంపద ఉన్నదని ముద్రితాలు అముద్రితాలుగా ఉన్న ఆయన పుస్తక సంపదను వారి కుటుంబ సభ్యులు సహకారంతో తగు రీతిన భద్రపరచాలని సూచించారు. ఉపాధ్యాయుల అన్నపూర్ణేశ్వరరావు మాట్లాడుతూ ఆయన పద్యపాన ప్రియుడని ప్రాచీన కాలమునాటి పద్యాలను ఎంతో చక్కగా వినేవారిని అన్నారు. సంతాప సభలో పాల్గొన్న పలువురు సాహితీవేత్తలు ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ తో తమకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. అయన కుమారులు మాడభూషి వరదరాజ మాడభూషి మనోహర్ అభిమానులు పోలిశెట్టి గొకలే పోలిశెట్టి క్రాంతికానుకొలను శ్రీనివాస్పేరిచేర్ల ప్రతాప రాజుకనకరాజు రాజేంద్ర తాళబత్తులు వెంకటేశ్వరరావు కోలాటి పెద్దిరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నా

# గన్నవరంలో అంబరాన్నంటిన 'చంద్రన్న' జన్మదిన వేడుకలు

**అలుపెరగని పోరాట యోధుడు చంద్రబాబు: వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

**అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు: మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య**

**ప్రపంచ పటంలో తెలుగు ఖ్యాతిని చాటిచెప్పిన నాయకుడు చంద్రబాబు: తెదేపా శ్రేణులు**

**ఎటపాక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణ సారథి, తెలుగుజాతి ఆశాజ్యోతి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి పండుగ వాతావరణంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు మచ్చలేని మహోన్నత నాయకుడని కొనియాడారు. 76 ఏళ్ల ప్రాయంలోనూ యువకుడిని తలపించే ఉత్సాహంతో, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ఆయన అలుపెరగని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి వంటి అద్భుతమైన రాజధానిని కానుకగా అందించిన దార్శనికుడు ఆయనేనని కొనియాడారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచస్థాయి ఐటీ హబ్‌గా నిలిచిందంటే అది చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమని, అదే తరహాలో ఏపీని కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు విదేశీ కంపెనీలను రప్పిస్తూ లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. "తెలుగు జాతి, మానవ సృష్టి ఉన్నంతకాలం చంద్రన్న పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది" అని ఆయన



భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి జోడెడ్లలా దూసుకుపోతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నేత నారా లోకేష్‌ల సమన్వయంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచల సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ శ్రేణులు ,అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. జై బాబు.. జై జై బాబు నినాదాలతో గన్నవరం మార్మోగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కణితి మధు, సీనియర్ నాయకులు కరి పెద్ద శ్రీనివాస్, పెనుబల్లి సాయి,





సంద్ర రఘు, యూనిట్ ఇన్చార్జి బాచినేని మల్లేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము (గౌరీదేవిపేట), ఏసుపాక బాలాజీ (గన్నవరం), ఎంపీటీసీ పాయం దేవి, ములిశెట్టి శేఖరం, కందుకూరి సూరిబాబు, మందలపు శ్రీనివాసరావు, కరి వెంకటేశ్వరరావు, పూసా రాఘవులు ,టేకుమళ్ళ రూప లక్ష్మి, ముత్యం సురేష్ గౌడ్,బొమ్మగాని శ్రీనివాసరావు,ధర్మానాయక్, ముక్కెర భద్రరావు,ఎస్కే రఫీ ,ఆకుల పుల్లారావు, మాజీ సర్పంచ్ ఉలవల శివ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు

**తెలుగువారి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన నాయకుడు చంద్రబాబు:**

**మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్**

**కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసిన కూటమి నాయకులు**

**చింతూరు ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదిన వేడుకలను సోమవారం చింతూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ (కూటమి) నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా చంద్రబాబు నాయుడు గారి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును నాయకులు కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, నినాదాలతో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ, తెలుగువారి గౌరవ ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. "దేశభాషలందు తెలుగు లెస్స" అనే నానుడిని నిజం చేస్తూ, తెలుగు జాతికి గుర్తింపు తెచ్చారని తెలిపారు. 1950లో జన్మించిన ఆయన, అలుపెరగని పోరాటంతో చరిత్రలో అమోఘమైన విజయాలు సాధించారని, కూటమిని సమర్థవంతంగా నడిపిస్తూ రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి నాయకులు మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ వృద్ధికి చంద్రబాబు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సుస్థిరమైన, సుసంపన్నమైన పాలనను ప్రజలకు అందిస్తున్నారని వారు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ మండల అధ్యక్షులు ఓబులనేని రామారావు చౌదరి, సీనియర్ నాయకులు ఆకోజు నూకాచారి, మహిళా మండల అధ్యక్షురాలు నాగ మంగ వేణి, మాజీ సర్పంచ్ సోడే శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ ఓ నరసింహారావు చౌదరి, మండల ఉపాధ్యక్షులు కట్ట శంకర్, క్లస్టర్ కో కన్వీనర్ పొదిలి రామారావు కుటమి నాయకులు దాసరి వెంకటరమణరెడ్డి, ఎస్ కే జానీ, కారం లక్ష్మి, కారం సత్యవతి, సాయం శ్రీలత, భూక్య మోహన్, పయ్యావుల నాగేశ్వరరావు, బీడే సతీష్ తదితరులు పాల్గొని చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎటపాకలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు**



**ఎటపాక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, భావితరాల ఆశాదీపం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను పోలవరం జిల్లా ఎటపాక మండల కేంద్రంలో సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న అపర చాణక్యుడు చంద్రబాబు నాయుడు అని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. బాబు విజన్ వల్లనే రాష్ట్రం ఐటీ, మౌలిక సదుపాయాల రంగంలో దూసుకుపోతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎటపాక గ్రామ కమిటీ కార్యదర్శి అనుగోజు మురళి, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, ఐటీడీపి అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోసుల వీర్రాజు, తెలుగు యువత నాయకులు దాడి ప్రవీణ్, పాశం రాజు, సగుర్తి ప్రసాద్, రాచబంటి ముత్యాలు, అనుగోజు అశోక్, సోయం బాబురావు తదితర ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో అట్టహాసంగా 'చంద్రన్న' జన్మదిన వేడుకలు

**అలుపు ఎరగని కెరటం.. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు ప్రదాత**

**కాలంతో పోటీ పడే మహానేత: నలజాల శ్రీకాంత్**

**ఘనంగా కేక్ కట్ చేసి, చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పార్టీ శ్రేణులు**



**ఎటపాక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం నెల్లిపాకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నలజాల శ్రీకాంత్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అలుపు ఎరగని కెరటం వంటి వారని కొనియాడారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కాలంతో పోటీ పడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న పోరాటం అపూర్వమని పేర్కొన్నారు. సవాళ్లకు ఎదురెళ్తూ, కింద పడిన ప్రతిసారీ రెట్టింపు ఉత్సాహంతో ఉవ్వెత్తున లేచే ఆయన పయనం యువతరానికి ఒక గొప్ప పాఠమని అన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ రేపటి భవిష్యత్తు కోసం ఆయన పడుతున్న ఆరాటం అందరికీ ఆదర్శమని, తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతగా చంద్రబాబు నిండు నూరేళ్లపాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో నెల్లిపాక సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ ఏలూరి వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రెడ్డి రామకృష్ణ, గ్రామ కమిటీ సెక్రటరీ గుండాల నరేష్, బూత్ ఇంచార్జ్ ఏలూరు ఠాగూర్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి రంజిత్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు సండా నర్సారావు, పురేటి వెంకటేశ్వరరావు, అయినాల నగేష్, మొద్దోజు విశ్వనాథం, బొల్లా నర్సారావు, పొంగేటి సూర్యం మరియు నెల్లిపాక పంచాయతీ తెలుగుదేశం కుటుంబ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

--ఏలేశ్వరం అన్నా క్యాంటీన్లో ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

--నియోజకవర్గంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

--పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే సత్యప్రభ

--అన్నవరం తొలి పావంచా వద్ద ప్రత్యేక పూజలు





**కాకినాడ జిల్లా ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఏలేశ్వరం పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద స్థానిక నాయకులతో కలిసి అన్నదానం చేపట్టి,వృద్ధులు,మహిళలు,కార్మికులతో మమేకమయ్యారు. అనంతరం ప్రజలతో కలిసి భోజనం చేసి,ఆహారం నాణ్యతపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా విజనరీ చంద్రబాబు 76వ జన్మదినం సందర్భంగా ఆధ్యాత్మిక,సేవా కార్యక్రమాలు నిర్వహించామని,అన్నవరం తొలి పావంచా వద్ద ప్రత్యేక పూజలు,పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రజల తరపున ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్లలో ఉచిత ఆహారం కోసం భువనేశ్వరి రూ.76 లక్షలు అందించారని చెప్పారు.ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శిగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,ఏలేశ్వరం రూరల్ మరియు టౌన్ పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,మూది నారాయణ స్వామి,యువ నాయకులు బొదిరెడ్డి గోపి,పసల సూరిబాబు,బ్యాంకు రాజు,బస్సా మహాలక్ష్మిప్రసాద్,మైరాల కనకారావు,వాగు రాజేష్,జిగటాపు సూరిబాబు,పలివెల శ్రీనివాస్,ఎండగుడి నాగబాబు, కోణాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,మామిడి లలిత తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం లో ఘనంగా ముఖ్యమంత్రి 76వ జన్మదిన వేడుకలు







**ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన ముఖ్యమంత్రి 76వ జన్మదిన వేడుకలు.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం లో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు,అభిమానులు మధ్యన ముఖ్యమంత్రి జన్మదిన కేక్ కటింగ్ చేసి సంబరాలు జరిపిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యాలయంలో 150 యూనిట్ లు వరకు రక్తధానం చేసిన కార్యకర్తలు, అభిమానూలు ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసి 500 మందికి పైగా బీపి,షుగర్ వంటి టెస్ట్ లు జరిపి మందులు పంపిణీ అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి వందలాది వాహనాలతో బాణాసంచి నడుమ, పండగ వాతావరణంతో అమ్మవారి దేవాలయం వరకు భారీ ర్యాలీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరుమీద శ్రీ నీలమణి దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దేవాలయం ఆవరణలో ముఖ్యమంత్రి 76 వ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ముఖ్యమంత్రి వర్యులు నిండు నూరేళ్లు ఆయు:ఆరోగ్యాలతో సుదీర్ఘ కాలం పాటు రాష్టానికి సేవచేసే భాగ్యం కల్పించాలని అమ్మవారికి కార్యకర్తలతో కలసి 1016 కొబ్బరికాయలు కొట్టించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్యమంత్రి పేరు మీద నిరుపేదలకు,వస్త్రాలు లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ అలాగే జన్మదిన వేడుకలలో భాగంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు ముఖ్యమంత్రి పేరు మీద పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది ముఖ్యమంత్రి 76 వ జన్మదినం సందర్భంగా అతని శ్రీమతి శ్రీ నారా భువనేశ్వరి రాష్ట్రంలో ఉన్న అన్నా క్యాంటీన్ లలో ఒక రోజు ఉచిత అన్నదానం కోసం 76 లక్షలు రూపాయలు విరాళం ఇచ్చిన సందర్భంగా ప్రజలకు,కార్యకర్తలకు, అభిమానులకు సుమారు 1000 మందికి దగ్గర ఉండి వడ్డించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి రథసారథి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను పాతపట్నం నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ,జన్మదిన వేడుకలలో భాగంగా ముందు తన కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు,కార్యకర్తలు,అభిమానుల నడుమ కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది అభిమానులు రక్తదానం చేయడం జరిగింది అదేవిధంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో సుమారు 500 మందికి పైగా ఉచిత టెస్ట్ లు జరిపి నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగింది అనంతరం వందలాది వాహనాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి బాణా సంచి నడుమ పండగ వాతావరణం లో శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం ముఖ్యమంత్రి మీదన ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే 76వ జన్మదిన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది అలాగే ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయు:ఆరోగ్యంగా ఉండి ఆంధ్ర రాష్ట్రానికి సుధీర్గ కాలం పాటు సేవలందించాలని కార్యకర్తలతో కలిసి అమ్మవారికి 1016 కొబ్బరికాయలను కొట్టడం జరిగింది అలాగే యాచకులకు, వృద్ధులకు వస్త్ర దానం చేసిన తరువాత స్థానిక సిహెచ్సి లో రోగులకు పండ్లను,రొట్టెలను పంపిణీ చేశారు అదేవిధంగా ముఖ్యమంత్రి 76వ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలోని అన్నా క్యాంటీన్లలో ఉచిత అన్నదానం చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ధర్మపత్ని నారా భువనేశ్వరి అమ్మ 76 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వడంతో సుమారు 1000 మందికి పైగా ఎమ్మెల్యే దగ్గర ఉండి అన్నదానం చేయడం జరిగింది అంబరాన్ని అంటిన ముఖ్యమంత్రి జన్మదినం వేడుక సంబరాల్లో పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థానం

- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.
- రాజుపాళెం ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని రాజుపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ఎల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం బద్వేల్ మండల పరిధిలోని రాజుపాళెం ఉన్నత పాఠశాల నందు పాఠశాల వార్షికోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, మనిషి మనుగడకు చదువు, సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. విద్యార్థులు వేసవి సెలవులలో సమయాన్ని వృథం చేయకుండా చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో ప్రతి విద్యార్థికి అభ్యసన అనేది అంతే అవసరమని, అభ్యసన ద్వారానే విద్యార్థి ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారని పేర్కొన్నారు. అభ్యసన ద్వారానే మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తద్వారానే జీవితంలో విజయం సునాయసమవుతుందని పేర్కొన్నారు. తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన, కృషి, పట్టుదల ఉండాలన్నారు. విద్యార్థుల అభ్యసన ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువ ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. నేటి కాలంలో అవసరానికి మించి వాడుతున్న పరికరం మొబైల్ ఫోన్ అని, ఇది సమయాన్ని వృధా చేయడమే కాకుండా, చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుందని, మెదడుపై, కంటి చూపుపై ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభిస్తుందని, కార్పొరేట్ మాయాజాలంలో పడి ప్రభుత్వ విద్యా రంగం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చూపకూడదన్నారు. విద్యార్థి సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడేది ప్రభుత్వ పాఠశాలలేనని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేస్తే, ఊరి బడి కనుమరుగవుతుందని, తద్వారా పేదలకు విద్య దూరమవుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడులలోనే తమ పిల్లలను చేర్పించి ఊరి బడిని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.బాల ఓబన్న, జి.ఆంథోని రావు, పట్టెం వెంకటసుబ్బారెడ్డి, శ్రీకాంత్, సరస్వతి, బి.థామస్, ఎన్.శ్రీధర్ రెడ్డి, ఎల్.వెంకట రెడ్డి, విద్యా కమిటీ చైర్మెన్ కె.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# జగజ్యోతి బసవేశ్వరుడు చూపిన మార్గం మనందరికీ ఆదర్శప్రాయం

ఘనంగా విశ్వగురు బసవేశ్వర జయంతి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం
అంగరంగ వైభవంగా శ్రీ బసవేశ్వరుని శోభాయాత్ర.
ముగిసిన శ్రీ కలబురగి శరణు బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం
ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీధరగడ్డ శ్రీ మరికొట్టూరు దేశికేంద్ర మహాస్వాములు ,ప్రముఖ వీరశైవ సంఘం నాయకులు

**హోళగుంద, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి న్యూస్:-** జగజ్యోతి బసవేశ్వరుడు చూపిన మార్గం మనందరికీ ఆదర్శప్రాయమని శ్రీ మరికొట్టూరు దేశికేంద్ర మహాస్వాములు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో జగజ్యోతి బసవేశ్వరుని 893వ జయంతి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు.ముందుగా ఊరేగింపు కార్యక్రమాన్ని ఎస్ఐ దిలీప్ కుమార్ పూజ కార్యక్రమం చేపట్టి ప్రారంభించారు. అనంతరం జగజ్యోతి బసవేశ్వర మరియు కలబురగి శరణు బసవేశ్వర స్వామి చిత్రపటాలను గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో,డప్పు వాయిద్యాలతో,భజన చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.అనంతరం స్థానిక తేరుబజర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహాన్ని శ్రీ మరికొట్టూరు దేశికేంద్ర మహాస్వాముల చేతుల మీదుగా ప్రతిష్టాపించారు.ఈ సందర్భంగా శ్రీ మరి కొట్టూరు దేశికేంద్ర మహా స్వాములు మాట్లాడుతూ "సమానత్వం" అనే విత్తనాన్ని నాటి, ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాది వేసిన విశ్వగురు బసవేశ్వరుడని అన్నారు.శ్రీ జగజ్యోతీ బసవేశ్వరుడు చూపిన మార్గంలో అందరూ నడిచి సమానత్వాన్ని సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు.సంప్రదాయాలు పద్ధతులు మనలోని ఐక్యతను పెంపొందించే విధంగా ఉండాలని,బసవేశ్వరుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సమాజంలో కులవ్యవస్థను వర్ణభేదాలను,లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన ఏకైక వ్యక్తి బసవేశ్వరుడు తెలిపారు.అదేవిధంగా చుట్టూ పక్కల గ్రామాలైన ఎల్లార్తి,సులువాయి తదితర గ్రామాల్లో బసవ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

**ముగిసిన కలబురగి శ్రీ శరణు బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం**

ప్రతి ఏడాది మాదిరిగా బసవ జయంతిని పురస్కరించుకుని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ,భారత్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శివశంకర్ గౌడ ఆధ్వర్యంలో గత 21 రోజుల పాటు నిర్వహించిన కలబురగి శ్రీ శరణు బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.అనంతరం కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీరశైవ బంధుభాందావులు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అయ్యా అధికారులు మరుట్ల 3 వ కాలనీ వాసులకు గుక్కెడు నీరు ఇవ్వండి



**ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** అనంతపురం జిల్లా కోడేరు మండలం మరుట్ల మూడవ కాలనీలో దాదాపుగా మూడు రోజులు కావస్తున్నా కూడా తాగునీరు లేక మరుట్ల మూడవ కాలనీ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంచాయతీ విద్యుత్ మోటార్ పైప్లైన్లు పగిలిపోవడంతో దాదాపుగా మూడు రోజుల నుంచి గ్రామంలోకి తాగునీరు రాలేదని ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పొలాల నుంచి వెళ్లి నీళ్లు తీసుకొస్తున్నట్లు తెలిపారు దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులను విన్నవించుకుంటున్నారు. కావున కుడేరు ఎంపీడీవో, మండల స్పెషల్ ఆఫీసర్, మరుట్ల గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ వెంటనే స్పందించి నరుట్ల మూడో కాలనీ గ్రామవాసులకు విద్యుత్ మోటర్లు మరియు పైప్ లైన్లు మరమ్మతులు చేయించి వెంటనే తాగునీరు ఇవ్వవలసిందిగా వేడుకుంటున్నారు. లేకపోతే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వాపోయారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యం



**బుట్టాయగూడెం ఏప్రియల్ 20(ప్రజాజ్యోతి):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి ఆయన తోనే సాధ్యమని బుట్టాయగూడెం టిడిపి పార్టీ మండల అధ్యక్షులు మొగపర్తి సోంబాబు అన్నారు.టిడిపి జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు మండల కేంద్రములోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బుట్టాయగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు, రొట్టె పంపిణీ చేశారు.మొగుపర్తి సోంబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని,జిల్లా రైతు సంఘం కార్యదర్శి గద్దె అబ్బులు,టౌన్ పార్టీ అధ్యక్షులు కుందుల శ్రీను,జిల్లా కార్యదర్శి కొమరం మల్లేశ్వరరావు, రాష్ట్ర జిసిసి డైరెక్టర్ మడకం కన్నపరాజు,ఏఎంసి వైస్ చైర్మన్ కొండెపాటి రామకృష్ణ,పసుమర్తి భీమేశ్వరరావు,బొబ్బర ఎలీషా, పఠాన్ రసూల్ ఖాన్,కోర్స వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లార్తిలో ప్రశాంతంగా పంచాయతీ పార్కింగ్ వేలం పాటలు



**హొళగుంద,ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి న్యూస్ -** హొళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో పంచాయతీ పార్కింగ్ స్థలానికి సంబంధించిన వార్షిక వేలం పాటలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ వేలం ప్రక్రియలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొని పోటీపడ్డారు.ఎంపీడీవో విజయలలిత, డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ షఫీ హాజరై వేలంపాటలను నిర్వహించారు.పార్కింగ్ కు వాహనాల రుసుములకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ప్రారంభ ధర రూ. 4,21,000 నుండి వేలం ప్రారంభమై, రూ. 4,25,000 లకు హెచ్ నాగరాజు ఈ పార్కింగ్ హక్కులను దక్కించుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు ఈ వేలం ఒక సంవత్సర కాలపరిమితి కోసం మాత్రమే అమలులో ఉంటుందని తెలిపారు.వేలం ద్వార వచ్చిన ఆదాయంతో గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వినియోగిస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వీయ గణన చేసుకోండి అపోహలు నమ్మకండి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): ఏప్రిల్ 16వ** తారీకు నుండి మే 30వ తారీకు వరకు దేశ వ్యాప్తంగా జరిగే జనాభా గణనను ఆన్లైన్ ద్వారా స్వీయ గణన చేసుకోవాలని ఇందులో ఎటువంటి అపోహ లకు తావు ఇవ్వకుండా అందరు స్వీయ గణన చేసు కోవాలని రానిపక్షంలో సచివా లయ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి సహకరించి జనాభా గనన ప్రక్రియకు సహకరించాలని గుంతకల్లు నియోజకవర్గం ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు తాసిల్దార్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి సంబంధిత అధికారులు గుంతకల్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభల నూతన కమిటీ ఎన్నిక







**నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలి**

**పాత కార్మిక చట్టాలు అమలు చేయాలి**

**గుంతకల్లు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని బిటి టిపకిరప్ప భవనం నందు ఏఐటీయూసీ పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి జే.రాజారెడ్డి హాజరై గుంతకల్లు పట్టణంలో రెండు 18,19వ తేదీ లలో రోజు లు పాటు జరిగిన మహాసభల నూతన కమిటీని ప్రకటించ డం జరిగింది. అనంతరం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మహాసభలో చేసినటువంటి తీర్మానాలను మీడియా మిత్రులకు తెలియ డం జరిగింది. ముందుగా గుంతకల్లు ఏఐటియుసి నాయకత్వానికి పార్టీ నాయకత్వానికి మహాసభలు విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలియజే స్తూ, ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, అంతవరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, హమాలి ఆటో వీధి వ్యాపార స్తులకు సంక్షేమ చట్టం చేసి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, ఆటో కార్మికులను ఇబ్బంది కలిగించే జీవో నెంబర్ 21,31 వెంటనే రద్దు చేయాలని స్కీమ్ కార్మికులైన అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి పర్మినెంట్ ఉద్యోగులకు కార్మికులకు బకాయి ఉన్న 4 డిఏలు 3 సంవత్సరాల సరెండర్ లివులు,ఎండోమెంట్ విడుదల చేయాలని, మూడు సంవత్సరాల కిందట ఇవ్వా ల్సిన 12 పి ఆర్సి ఇవ్వాలి, పిఆర్సి కమిటీ ప్రకటించాలి, అంతలోపు 30% తగ్గకుండా ఐఆర్ ఇవ్వాలని, అనంతపు రం జిల్లాలో కార్మికులకు మెరుగైన ఈఎస్ఐ సేవలందిం చే విధంగా డిస్పెన్సరీ అభివృద్ధి చేసి ప్రైవేట్ హాస్పి టల్లో మెరుగైన సేవలు అందించాలి. భవనిర్మాణ సంక్షేమ బోర్డుకు ప్రత్యేక నిధులు కేటాయించి పటిష్టం గా అమలు చేయాలని గత ఏడు సంవత్సరాల నుండి బకాయి ఉన్న క్లైములు వెంటనే విడుదల చేయాలి. ఆస్పత్రిలో పనిచేసే 50 సంవ త్సరాల వయసు ఉన్న వారిని తొలగించిన శానిటేషన్ కార్మి కులను వెంటనే విధులకు తీసుకొని 60 సంవత్సరాలు వరకు కొనసాగించాలి. మున్సి పల్ రంగంలో మరణించిన రిటర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలి జిల్లాలోని మున్సిపాలిటీలో జనాభా కు అనుగుణంగా కార్మికులు సంఖ్యను పెంచాలి మున్సిపల్ కార్మికులకు సంక్షే మ పథకాలు వర్తించే విధంగా చూడాలి. స్కూల్స్ స్వీపర్, వాచ్మెన్ లకు వేతనాలు పెంచాలి. ఈఎస్ఐలో నెలకొ న్న కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి అనంత పురంలో ఈఎస్ఐ కోర్టు ఏర్పాటు చేయాలి. ఆటో కార్మికులకు వాహన మిత్ర విడుదల చేయాలి. ఈనెల 26,27,28, తేదీల్లో తిరుపతి లో జరగబోయే రాష్ట్ర మహాస భలకు పెద్ద ఎత్తున బయలు దేరి రాష్ట్రమసభలు జయ ప్రదం చేయాలని పిలుపుని వ్వడం జరిగింది.

**ఏఐటియుసి జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులుగా జె రాజారెడ్డి, అధ్యక్షులు బి మహేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. చిరంజీవి, ఉప ప్రధాన కార్య దర్శి వికృష్ణుడు, ఉపాధ్యక్షు లు రామకృష్ణ(భవనిర్మాణ), శంకర్ (ఏఐబిఈఏ), జ్యోతి లత (అంగన్వాడి) కొండయ్య,(ఆర్టీసీ) కార్యదర్శులు సి.రాజు, (ఆటో), ఎస్ఎం భాష ( మధ్యాహ్న భోజనం) వెంకటేష్, (మెడికల్) కృష్ణనాయక్, (అనంతపురం నగరం) వర్కింగ్ కమిటీ 31మంది,85 మంది కౌన్సిల్ సభ్యులను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.చిరంజీవి, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి సిరాజు,ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్ ఈశ్వరయ్య, మల్లయ్య, దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అయ్యా విద్యుత్ అధికారులు మరియు కాంట్రాక్టర్ విద్యుత్ ఫోల్ ను కొంచెం పక్కకు మార్చండి

**ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి బ్యూరో :-** సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం లో చాపట్ల గ్రామశీ లో ఏకిల మారెప్ప అనే గ్రామస్తుని ఇంటి దగ్గర దాదాపుగా గద్దలయ్య స్వామి కొన్ని సంవత్సరాలు గా కొలువై ఉన్నారు. ఈమధ్య కాలంలో గ్రామంలో గల సింగిల్ పేస్ నూతన విద్యుత్ లైన్ నిర్మిస్తున్నారు. ఇందులో ఇందులో భాగంగా విద్యుత్ అధికారులు మరియు విద్యుత్ కాంట్రాక్టర్ అక్కడ స్వామివారి శిలా విగ్రహం కొలువైంది అని ఏకిల మారప్ప విద్యుత్ అధికారులకు మరియు విద్యుత్ కాంట్రాక్టర్కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా స్వామివారి శిలా విగ్రహానికి అడ్డంగా సింగిల్ లైన్ విద్యుత్ పోల్ అడ్డంగా నటడం జరిగింది. కావున విద్యుత్ అధికారులు మరియు విద్యుత్ కాంట్రాక్టర్లు వెంటనే స్వామివారి శిలా విగ్రహం పక్కనే ఉన్న విద్యుత్ పోల్ను పక్కకు మార్చాల్సిందిగా వేడుకుంటున్నారు. ఈ విషయం పై ఉన్నతాధికారులు చెప్పినా కూడా విద్యుత్ అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. కావున వెంటనే దేవుని శిలా విగ్రహం పక్కనే నాటిన ఫోను కాస్త పక్కకు జరపవలసిందిగా తెలుపుచున్నారు. లేకపోతే మరొకసారి కూడా ఉన్నతాధికా



అధికారుల దృష్టికి అటు విద్యుత్ అధికారుల పైన మరియు



విద్యుత్ కాంట్రాక్టర్ పైన కంప్లైంట్ ఇస్తామని తెలిపారు.

# అన్నవరం వైసీపీ నేత కొండపల్లి అప్పారావును పరామర్శించిన నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు ముదునూరి మురళి కృష్ణంరాజు

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత కొండపల్లి అప్పారావును సోమవారం ప్రత్తిపాడు నియోజకవర్గ నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు పరామర్శించారు. ఇటీవల రాజమహేంద్రవరం కిమ్స్ ఆసుపత్రిలో అప్పారావు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయన నివాసానికి వెళ్లిన మురళిరాజు, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని,వారి కుటుంబం అప్పారావుకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, తాటిపాక కృష్ణ, కొల్లు చిన్న, పలివెల ఈశ్వరరావు, గంపల సత్తిబాబు తదితర పార్టీ నాయకులు



పాల్గొన్నారు.

**--తుని తాండవ షుగర్స్ మాజీ చైర్మన్ నాగం దొరబాబు ను పరామర్శించిన మురళీకృష్ణంరాజు..**

తుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాండవ షుగర్స్ మాజీ చైర్మన్ నాగం దొరబాబును ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు సోమవారం



పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్లో గొంతు శస్త్రచికిత్స చేయించుకుని చామవరంలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న దొరబాబును మురళీరాజు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. దొరబాబు త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలవరంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు...!!!

**జి.కొండూరు :( ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలను మైలవరం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ వద్ద కూటమి కుటుంబ సభ్యులు భారీ కేకును ఏర్పాటు చేసి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు చేత కట్ చేయించారు. ఈ సందర్భంగా బాణసంచాను కాల్చారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద కేకులు కట్ చేసి జై చంద్రబాబు అంటూ హర్షాన్ని వ్యక్తం చేశారు. మైలవరంలో కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి బృహత్తరమైన కార్యక్రమం సీఎం చంద్రబాబు ఆలోచనలలో నుంచి ఉద్భవించిందన్నారు. నేడు సీఎం చంద్రబాబు జన్మదినం





సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అన్నక్యాంటీన్లలో భోజనం నిమిత్తం రూ.76 లక్షలను అమ్మ భువనేశ్వరి గారు విరాళంగా ఇచ్చారన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింప చేస్తున్న సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంత రం అన్నక్యాంటీన్లో ఆహారాన్ని వడ్డించారు. మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిభంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** సత్ప్రవర్తన బైండ్ఓవర్ ఉల్లంఘించి నందుకు బెల్ట్ ముద్దాయికి పదిహేను వేల రూపాయల అపరాధ రుసుము విధించిన పాతపట్నం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం, పాతపట్నం గ్రామములోని మొండిగళ్ళ వీధిలో నివాసముంటున్న బోయన శేఖర్ అనే వ్యక్తి గతములో బెల్ట్ కేసులో పట్టుబడినందున అతను సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఒక సంవత్సర కాలముకి ఫిబ్రవరి నెల లో మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, పాతపట్నం వారి ముందు బైండ్ఓవర్ అయినారు. తరువాత మార్చి నెలలో మళ్ళీ అనధికారికముగా మద్యం బాటిళ్ళు రవాణా చేస్తూ పట్టుబడిన కారణముగా బోయన శేఖర్ ను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ పాతపట్నం వారి ముందు హాజరు పరచగా పదిహేను వేల రూపాయలు అపరాధ రుసుము విధించినట్లు ఎక్సైజ్ సి.ఐ. కోట కృష్ణారావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. అపరాధ రుసుమును శేఖర్ ప్రభుత్వ ఖాతా లో చాలనా రూపములో జమ చేసినట్లు ఆయన తెలిపారు. పాతపట్నం స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 132 మంది పాత ముద్దాయిలను బైండ్ఓవర్ చేశామని, ఎవరైనా సరే నిబంధనలను ఉల్లంఘించితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సి.ఐ. కృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇట్లు
కోట కృష్ణా రావు,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, పాతపట్నం.

## విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా





**ఏప్రిల్ 20 కూడేరు ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** మరుట్ల రెండవ కాలనీ విద్యుత్ సబ్స్టేషన్ అంధకారంలో చీకట్లో లో వోల్టేజ్ సమస్య మరియు పాముల బెడదా ఉంది లైట్లు కూడా లేవు మరియు సబ్ స్టేషన్ లో ఫోన్స్ సౌకర్యం కూడా లేదు. అర్థులకు నీరు పోసే నాథులే కరువైయారు. మరియు రెగ్యులర్ లైన్ ఇన్స్పెక్టర్ కూడా లేరు అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ కూడా ఏమీ లేదు. సబ్ స్టేషన్ లో నీరు ఆపరేటర్లు బయట ఎత్తుకొని వచ్చి పోస్తున్నారు తాగడానికి కూడా లేవు సబ్ స్టేషన్ కి ఫోన్ లేదు ఆపరేటర్లకు ఫోన్ చేసి కనుక్కున్న లేప కరెంటు టైమింగ్ అయిపోతుంది మాకు రెండు గ్రూపులు 3సప్లై. ఇవ్వమని రైతులు వేడుకుంటున్నారు ఇప్పుడు మూడు గ్రూపులు సప్లై ఇస్తున్నారు. మరియు బోర్ మారమ్మతులు చేయమని యస్ ఇ,మరియు డి ఇ,ఎ ఇ లు పరమిషన్ కూడా ఇచ్చారని స్థానికులు వాపోతున్నారు కావునా వెంటనే కాంట్రాక్టర్ వెంటనే తాగునిటీ బోరు,మోటార్ వెంటనే మరమ్మాత్తులు చేయించాలని అటు రైతులు ఇటు స్థానికులు వాపోతున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేగంగా కోలుకోవాలంటూ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసిన జనసేన నాయకులు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ప్రజల గుండె చప్పుడు అయిన తమ నాయకుడు పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ పాతపట్నంలో శ్రీ శ్రీ శ్రీ నీల మణి దుర్గ అమ్మవారి ఆలయంలో జనసేన నాయకులు పూజలు చేశారు. ముందుగా పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు చేసి,కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని వేడు కొని డిప్యూటి సీఎం త్వరగా కోలుకొని ప్రజల కోసం పనిచేస్తూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో హిరమండలం ఏఎంసి చైర్మన్ మామిడి రామకృష్ణ,రేగేటి షణ్ముఖరావు,నక్క క్రాంతి కుమార్, ఎస్.సి సెల్ నాయకులు యడ్ల గోవిందరావు,పెద్దింటి హేమంత్,శిలా సింహాచలం స్వామి,పొట్నూరు లోకేష్,గొర్లె బాలరాజు మనోజ్,అవినాష్,గౌరీ శంకర్ తో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు



**రామాపురం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని కసి రెడ్డిగారిపల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురం పోలీస్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పై కేసులు నమోదు చేస్తామని ఎస్సై శివకుమార్ తెలిపారు. అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి చలానాలు విధించారు. రహదారి భద్రత కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి**




**ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని కాలువ రోడ్డుపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీలు ఎస్ఐ డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడినట్లు సమాచారం.

## హెల్మెట్ లేకుండా వెళ్లిన వారిపై చర్యలు

**సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి**



**ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండల కేంద్రంలోని కాలువ రోడ్డులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి సూచించారు.

## శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** రామాపురం మండలం, కసిరెడ్డిగారిపల్లె గ్రామం,కొత్త రోడ్డు నందు శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నూతన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగామంత్రిమాట్లాడుతూ,దేవాలయాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు.ఆలయ నిర్మాణం గ్రామాభివృద్ధికి దోహదపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మరియు టిడిపి సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి,శివారెడ్డి,మధుసూదన్ రెడ్డి, సుధాకర్,రేఖం బ్రదర్స్ దిలీప్, హోటల్ బాషా మరియు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇడమడకలో తాత్కాలిక సర్వీస్ రోడ్డు ఏర్పాటు దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు



**దువ్వూరు, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి )** మండలం పరిధిలోని ఇడమడక గ్రామం వద్ద గ్రామ పరిధిలో సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అనంతరం నేషనల్ హైవే అథారిటీ సహకారంతో తాత్కాలిక సర్వీస్ రోడ్డు ను ఏర్పాటు చేశారు. ఈ సర్వీస్ రోడ్‌తో ఇడమడకతో పాటు నారాయణపల్లి, ఉప్పలపాడు గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.అనంతరం దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు రోడ్డును సోమవారం పరిశీలించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ చర్యకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల మధ్య సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా



**బాపట్ల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని బాపట్ల నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు. బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు, బోగిరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో కుందుబట్లపాలెం సమీపంలోని కట్టపై ఉన్న ఎస్టీ కాలనీలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరయ్య ముఖ్య అతిథిగా హాజరై, వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలోని పేద ప్రజల మధ్య కేక్ కట్ చేసి, వారికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలతో కలిసి సరళంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ ఎస్సి సెల్ ప్రచార కార్యదర్శి సాదు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బత్తుల దయారావ్, తోట అరవింద్ తదితరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ సేవ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేరుకొండ ధాత్రి శ్రీ కి సన్మానం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 20.** ఏం ఈ సి లో పాలకొల్లు పట్టణ స్థాయిలో మొదటి స్థానం సాధించిన వేరుకొండ ధాత్రి శ్రీ కి స్వచ్ఛ సేవ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ట్రస్ట్ చైర్మన్ రావూరి సుధ ట్రస్ట్ కార్యాలయం వద్ద సన్మానం. జరిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రావూరి సుధ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తోబాటు విజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి తమ ట్రస్ట్ విద్యార్థులకు చదువు కోసం ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్న వారికి సహాయ పడుతుందని అన్నారు. మొదటి ర్యాంక్ సాధించిన ధాత్రిశ్రీ కి 5116 నగదు బహుమతి అందించామని, భవిష్యత్ లో ధాత్రిశ్రీకి చదువులో ట్రస్ట్ ద్వారా తోడ్పాటు అందిస్తామన్నారు. వైద్య,విద్య పరంగా ట్రస్ట్ సహకారం అందించాలని మా సంకల్పం అన్నారు. ట్రస్ట్ ద్వారా రక్త దాన శిబిరాలు,వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు యడ్ల జగన్నాథం, రావూరి రేష్మిత ఉమా,పడవల ఉమ శ్రీనివాస్, పెట్చెట్టి కృష్ణాజి,కోరాడ సూరిబాబు,వల్లభు దుర్గా ప్రసాద్,చేగొండి బాబీ,యడ్ల బాబు తదితరులు పాల్గొన్నారు

## అనంతగిరి కాలేజీ గిరిజన విద్యార్థినులకు వసతి గృహ భవనంమంజూరు కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలోవినతి పత్రం అందజేసిన జై భారత్ పార్టీ నాయకుడు చంటి. విద్యార్థినిలు.




**అనంతగిరి మండలం. ఏప్రిల్ 20. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. మండల కేంద్రం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని లకు వసతి గృహ భవనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భవనం ఏర్పాటు కోరుతూ మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జై భారత్ పార్టీ నాయకుడు చంటి కాలేజీ విద్యార్థినిలతో కలిసి ఎం.పీ.డీ.వో కు వినతి పత్రం అందజేశారు.

## వ్యక్తిని గాయపరిచినట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, ఏప్రియల్ 20 , ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో ఇటీవల ఓ వ్యక్తిని కత్తితో పొడిచి గాయపరిచినట్లుగా జరుగుతున్న దుష్ప్రచారంలో నిజం లేదని తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. నిందితుడు ఫిర్యాదు దారుడి తండ్రి దగ్గరికి వెళ్లి నీ కొడుకు కొంత సొమ్ము ఇవ్వాలి సొమ్ము ఇవ్వని నేపథ్యంలో నీ కొడుకును చంపేస్తాను అని బెదిరించాడే తప్ప ఫిర్యాదు దారుడు పై ఎటువంటి దాడి చెయ్యలేదని ఫిర్యాదు దారుడికి ఎటువంటి గాయాలు గాని దెబ్బలు గాని తగలలేదని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వీరిద్దరి మధ్య వివాదం ఉన్నట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయిందని అన్నారు. తనను బెదిరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారుడు నీరుకొండ రమేష్ ఇచ్చిన కంప్లైంట్ మేరకు వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు

## కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**బద్వేలు పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీలో ఉన్న కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 53 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు అభినందించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి 76 కిలోల కేక్‌ను కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అలాగే సుమారు 2000 మంది మహిళలకు చీరలను పంపిణీ చేయడంతో పాటు, మున్సిపాలిటీకి చెందిన 204 మంది కార్మికులకు వస్త్రాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానం సంపాదించుకున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం “విజన్ 2020” లక్ష్యంతో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసి, సైబరాబాద్ వంటి సాంకేతిక కేంద్రాలను తీసుకువచ్చారని తెలిపారు. దీనివల్ల యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసే దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు నాయుడు గారని, క్వాంటం వ్యాలీ వంటి ఆధునిక ప్రాజెక్టుల ద్వారా యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని, ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ 76వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు దార్శనికుడు, అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణం నందు ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మొదటగా హనుమాన్ సర్కిల్ నుంచి భారీగా సైకిల్ ర్యాలీతో పాత గుంతకల్లు శివాలయం వద్దకు సైకిల్ యాత్ర నిర్వహిం చి ఆలయ ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. అనంతరం శివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు మీద ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆ శివుడికి హోమం నిర్వహించి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని నారా చంద్రబాబు నాయుడు నూరేళ్లు సుఖసంతో షాలతో జీవించి ఉండాలని ఆ శివుడిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభ ప్రాంగణంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ ఈరోజు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం నిజంగా చాలా సంతోషకరమని మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వందేళ్లపాటు ఇలాగే ఆరోగ్యంగా ఉండి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి బాటలో నడపాలని కోరుకు న్నట్లు తెలిపారు. అనంతరం భారీ కేక్ ను టిడిపి నాయకు లు, కార్యకర్తలు మధ్యన కట్ చేసి సీఎం నారా చంద్రబాబు నాయుడు కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని నారా చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రామాపురంలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు




**రామాపురం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండల కేంద్రమైన రామాపురం లోని టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మించిన వేడుకలను మండల శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణుల సమాజంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి గొప్పతనాన్ని యువతకు భావితరాల స్ఫూర్తి ప్రధాత నవ్యాంధ్ర నిర్మాణ తొలిసారిగా రాథసారధి చంద్రబాబుకి దక్కిందన్నారు. పుట్టినరోజు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లకు 76 లక్షలు విరాళం ఇవ్వడం ఎంతో చెందిందన్నారు సంతృప్తి చెందిందన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి అన్నం పెట్టడం కంటే వేరేది ఏమి ఉండదన్నారు.

## ఆంధ్రా రైల్వే ప్రాజెక్టుకు రూ.9,889 కోట్లు కేటాయించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు

**-సత్యనారాయణ మూర్తి**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ కు కీలకమైన మరో రైల్వే ప్రాజెక్టు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు, రైల్వేమంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్ కు కాకినాడ జిల్లా బీజేపీ ఎక్సిక్యూటివ్ మెంబర్ ఐవివి సత్యనారాయణ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాజమండ్రి నుండి విశాఖకు 3వ,4వ రైల్వే లైన్లు ఏర్పాటుచేస్తారని,దీనికోసం కేంద్రం రూ.9,889 కోట్లు కేటాయించిందని,గోదావరిపై 4.3 కి.మీ. రైల్వే వంతెన వస్తుందని సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చాలా కీలకమని,ఈ ప్రాజెక్టు వల్ల కాకినాడ జిల్లాకు,కాకినాడ పోర్టుకు అనుసంధానత పెరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.మరిన్ని నూతన రైళ్లు దేశవ్యాప్త ప్రయాణాలకు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని సత్యనారాయణ మూర్తి తెలిపారు.

## మహాభారత యజ్ఞానికి అంకురార్పణ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



**రామాపురం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండల కేంద్రమైన రామాపురంలో ఈనెల 22 నుంచి జరిగే మహాభారత యజ్ఞానికి సోమవారం కమిటీ సభ్యులు అంకురార్పణ చేశారు. ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు చేశారు. ఉత్సవ విగ్రహాల ఊరేగింపు మహాభారత యజ్ఞం ప్రారంభమవుతుందన్న సంకేతాలు ఉంటాయి. మండల కేంద్రమైన రామాపురం నల్లగుట్టపల్లె గ్రామ పరిధిలో ఉండడంవల్ల నల్లగుట్ట పల్లె గ్రామ పరిధిలోని అన్ని పల్లెల లోను ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు చేస్తారు బుధవారం నుంచి జరిగే మహాభారత యజ్ఞం 15 రోజుల పాటు జరుగుతుంది మహాభారతాన్ని హరికథ రూపంలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివరిస్తారు. రాత్రుల సమయాల్లో మహాభారతాన్ని నాటకాల రూపంలో వేషధారణలు వేసుకొని చెప్తారు. ఈ మహాభారత యజ్ఞం 2002వ సంవత్సరం నుంచి జరుగుతూనే ఉంది కరోనా సమయంలో ఒకటి రెండు సంవత్సరాలు మినహా ప్రతి సంవత్సరం మహాభారత యజ్ఞాన్ని కొనసాగిస్తున్నారు. మహాభారత యజ్ఞానికి ముందుండి నడిపే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహాభారత యజ్ఞాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి ప్రసాద్ రెడ్డి దామోదర నాయుడు సుధాకర్ రెడ్డి వెంకటరామిరెడ్డి ఉత్సవ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు

- ఆయన నాయకత్వంలో అభివృద్ధి పథంలో కొనసాగుతున్న ఆంధ్ర రాష్ట్రం
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పారదర్శక పరిపాలన
- సూపర్ సిక్స్ పథకాల ద్వారా నేరుగా ప్రతీ కుటుంబానికి చేకూరుతున్న లబ్ధి
- పార్టీ శ్రేణులతో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తున్న విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన రాజకీయ అనుభవం నేడు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ ఇంట సంక్షేమం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి రాజధాని అత్యంత అవసరమని బలంగా విశ్వసిస్తూ అమరావతి నిర్మాణానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అమరావతి నిర్మాణం పూర్తి అయితే పరిశ్రమలు అభివృద్ధి చెంది యువత మరింత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఆయన పారదర్శక పరిపాలన ప్రతీ ఒక్కరికి ఆదర్శదాయకం అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆకలిని గుర్తించి 5 రూపాయలే అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. పేద వాడి ఆకలి తీర్చడంలో అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అభివృద్ధి ,సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపిస్తూ గత ప్రభుత్వ పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిరియా సోమేశ్వర రావు గంటా కృష్ణ మోహన్ ,నవనీతం సాంబ శివ రావు మాల్యాద్రి బాబీ, జానా వలి,జైపాల్ ఇపిలి మోహన్ పిరియ జగదంబ ఎరుబోతు శ్రావణి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించండి.

ప్రాథనోధ్యాయులు చదువుల విశ్వనాదం




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** మండలం తెంబూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులతో కలిసి సొమవారం ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు కలిశారు. ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించండి, మన ఊరు బడిలో మన పిల్లలు చేర్పించాలని, ప్రస్తుత బడిలో చదువుతున్న విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను గురించి విద్యార్థుల తల్లిదండ్రుల కు వివరించి అవగాహన కల్పించారు. నాణ్యమైన విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, షూస్, దానితో పాటుగా విధ్యార్థులకు పౌష్టికాహరంతో కూడిన మధ్యాహ్న భోజన పథకం తో కాకుండ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విధ్యార్థిపై ప్రతేక శ్రద్ద ఉంటుందన్నారు. పలువరులు తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు విచ్చ తమ పిల్లలను పాఠశాలలో చేర్పించారు. నూతన అడ్మిషన్ లు ప్రారంభమవుతాయని ప్రధాన ఉపాధ్యాయులు చదువుల విశ్వనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

- తహసీల్దార్ సంజీవ రెడ్డి,ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి )** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతుల ను తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి,ఎంపీడీఓ సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఎంపీడీఓ ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏవో అమర్నాథ్ రెడ్డి,ఏపీవో లక్ష్మి నారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఎఈ శివ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆరు మందికి అడ్మిషన్లు.



**ముత్తుకూరు, ఏప్రిల్20( ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో 6 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ అడ్మిషన్లు కల్పించింది. సోమవారం నిర్వహించిన మనబడి జ్ఞానబాట కార్యక్రమంలో ఈ అవకాశాన్ని విద్యార్థులు పొందారు. మండలంలోని రంగాచార్యుల కండ్రిగ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం నందు హెడ్మాస్టర్ విజయ స్నేహలత, బ్రహ్మ దేవి కాంప్లెక్స్ సి ఆర్ ఎం టి ఎస్ కే శివ బాబు, అంగన్వాడి కేంద్రం టీచర్ సంయుక్తంగా ఐదు సంవత్సరాలు పూర్తయిన విద్యార్థులను ఎంపీపీ ఎస్ పాఠశాలలో 1వ తరగతి నందు అడ్మిషన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల వద్దకే కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు వినడం -- అదే నిజమైన పరిపాలన



బాపట్ల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల జిల్లా పరిపాలనలో ప్రజలకు చేరువగా ఉండే విధానాన్ని స్పష్టంగా చాటుతూ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో అర్జీదారుల మధ్యకే వెళ్లి వారి సమస్యలను స్వయంగా విన్నారు. కేవలం కుర్చీలో కూర్చొని కాకుండా ప్రజల దగ్గరికి వెళ్లి స్పందించడం ద్వారా ఆయన సేవాభావం మరోసారి ప్రతిబింబించింది. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో 164 అర్జీలు నమోదయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను తెలియజేయగా, కలెక్టర్ స్వయంగా వారి వద్దకు చేరుకుని వినడం విశేషం. తన పరిధిలో ఉన్న అంశాలకు అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపగా, మిగతా అర్జీలను పరిశీలనకు, విచారణకు ఆదేశించారు.అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం సహించబోమన్నారు. మూస విధానాలకు చెక్ పెట్టి, సృజనాత్మకంగా పని చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలో అడ్వెంచర్ స్పోర్ట్స్ ప్రారంభం చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్న కలెక్టర్, బాపట్లను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో ఇది కీలకమన్నారు. త్వరలో సూర్యలంక బీచ్‌లో కూడా ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు.పర్యాటకుల భద్రత కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. బీచ్‌లలో పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టర్ లవన్న, డిపిఓ ప్రభాకర్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ టిడిపి అధ్యక్షులు వెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం



**గోపవరం ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి జన్మదినోత్సవం పురస్కరించుకొని మైదుకూరు రోడ్ అన్న క్యాంటీన్ మంచినీటి చలివేంద్రం వద్ద టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి గారి సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బో రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మిత్తికాయల రమణ, కె,వి సుబ్బారావు, ఎస్ఎం భాష, షేక్ మహబూబ్ బాషా, రాఘవేంద్ర, జొన్నలగడ్డ సుధాకర్ పెసల సుధాకర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొని అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని శివాలయంలో పూజలు



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 20ప్రజాజ్యోతి** జనసేన అధినేత డిప్యూటీ, సీఎం పవన్ కళ్యాణ్ గారు సర్జరీ నుండి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని కోరుకుంటూ బనగానపల్లి జనసేన నియోజకవర్గ నాయకులు దొడియం గురప్ప, కోవెలకుంట్ల వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ చెన్నకృష్ణుడు ఆధ్వర్యంలో కోవెలకుంట్లలోని శివాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారి పేరుపైన అర్చన, అభిషేకం నిర్వహించి ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాల తో కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన సైనికులు ఆంజనేయులు,మస్తాన్ వలి, శ్రీను, రామకృష్ణ, ఇమామ్, శివ, లింగమయ్య, షేక్షావలి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి యువనేత రితేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతమైన సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత నియోజకవర్గంలోని అన్ని అనాథ మరియు వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే, శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రితేష్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బద్వేల్ పట్టణంలోని ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రాంగణంలో బెంగళూరు వైదేహి హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్‌కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో రితేష్ రెడ్డి గారి పిలుపు మేరకు యువత పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు రూపొందించిన సీఎం గారి చిత్రపటం అందరినీ ఆకట్టుకుంది. ఈ సేవా మరియు జన్మదిన వేడుకలలో పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాలను విజయవంతం చేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, మరియు ముఖ్యంగా బద్వేల్ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు రితేష్ రెడ్డి గారు తెలిపారు. అందరి సహకారం మరియు ఆత్మీయత ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు జీవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్ లో చెన్నంపల్లి వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవి సుబ్బారెడ్డి మంచూరు సూర్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానం సంపాదించుకున్న నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం “విజన్ 2020” లక్ష్యంతో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసి, సైబరాబాద్ వంటి సాంకేతిక కేంద్రాలను తీసుకువచ్చారని తెలిపారు. దీనివల్ల యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసే దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు నాయుడు గారని, క్వాంటం వ్యాలీ వంటి ఆధునిక ప్రాజెక్టుల ద్వారా యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని, ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి 76వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఐపార్స్ పల్లి గ్రామంలో ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, జన్మదిన వేడుకలు..



**కంబదూరు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూర్ మండలం గొల్లపల్లి పంచాయతీ ఐపార్సపల్లి గ్రామ నందు నవ్యాంధ్ర నిర్మాత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, 76వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో యువనాయకుడు బిల్లే ప్రభాకర్.బిల్లే వాసుదేవ. వెంకటేష్ నాయక్. బిల్లే ప్రతాప్. బోయ నవీన్. బోయ నరేంద్ర.గోవింద్ నాయక్. బిల్లే శివన్న డీలర్ శివన్న నీరుగంటి శివన్న. నీరుగంటి గణపతి.శాంతమూర్తి. మల్లికార్జున ఫీల్డ్ అసిస్టెంట్ గురుమూర్తి. హరిజన నారాయణ. నరసింహామూర్తి. గోపి.సూరి.బిల్లే ప్రతాప్ వర్మ లింగమూర్తి. శ్రీనివాస్ నాయక్. రామాంజినేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అహోబిలం నుండి తిరుపతి వరకు లక్షహరి నామ సంకీర్తన యజ్ఞం.



**నంద్యాల ఎప్రిల్ = 20 ప్రజాజ్యోతి** అహోబిలం నుండి తిరుపతి వరకు లక్ష హరినామ సంకీర్తన యజ్ఞం కొనసాగుతున్న సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ కు చేరుకున్న ఇస్కాన్ పాదయాత్ర బృందం ఈ యొక్క కార్యక్రమం శ్రీశ్రీ ఆచార్య ప్రభుజి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన యజ్ఞం కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా పాదయాత్రలో భాగంగా శ్రీకృష్ణ పరమాత్మ యొక్క గ్రంథాలు మరియు ప్రసాద వితరణ కార్యక్రమాలు మరియు సంకీర్తనలు నిర్వహించుకుంటూ వెళ్తున్నామని ఇస్కాన్ బృందం తెలిపారు.

## దువ్వూరులో...ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**దువ్వూరు, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రం లోని మూడు రోడ్ల కూడలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు దువ్వూరు తెదేపా అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పిలుపుతో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**బాపట్ల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బాపట్లలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపుమేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బావుడా చైర్మన్, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా సేవా కార్యక్రమాలు చేపట్టారు.తదనంతరం పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా చేపడుతున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివ రావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శయన సంఘ అధ్యక్షురాలిగా మెండ ప్రభకు ఘన సత్కారం

- బురిడి కంచరాం గ్రామంలో ఘనంగా జరిగిన కార్యక్రమం
- నిరుపేదలకు ,వృద్ధులకు చీరలు పంపిణీ
- శ్రీ శయనుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తా : మెండ ప్రభ



పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ : పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామానికి చెందిన మెండ ప్రభ శ్రీ శయన సంఘ మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె భర్త మెండ తవుడు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత . ఈమె ఎన్నిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నాడు మెండ తవుడు ,ప్రభ దంపతులను ఘనంగా సత్కరించారు. గ్రామానికి సమాజానికి విశేషమైన సేవలందించనందుకు గాను స్తానిక శ్రీ శయన యువత ,మహిళలు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళా శిరోమణి ,సేవారత్న డొక్కా సీతమ్మ వారసత్వాన్ని పునుపుచ్చుకుని ఆదర్శ మహిళామణిగా మెండ ప్రభ నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఈ నిరుపేదలకు ,వృద్ధులకు 25 మందికి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదవకాశాన్ని అందజేసిన శ్రీ శయన సంఘ సభ్యులకు , గ్రామ పెద్దలకు శిల్పాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ శయనుల సంక్షేమానికి , అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ముందుగా స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 20 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్తానిక ప్రముఖులు శైలాడ అప్పల సూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మెండ తవుడు మాట్లాడుతూ సర్దార్ లచ్చన్న వేసిన రాజకీయ బీజాలే నేటి నాయకులకు ఎంతో ఉపయక్తమయ్యాయని తెలిపారు. నేడు విలువలు పతనమవుతున్న దిశలో నాటి తరానికి చెందిన సర్దార్ లచ్చన్న ఆదర్శంగా నిలిచారన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుండి మనకు లభించిన నాయకుల్లో గౌతు లచ్చనా ఒకరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా శ్రీ శయన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోండు వేణు ,రిజర్వ్ ఎస్. ఐ యాగాటి గోవింద ,యువజన నాయకుడు మెండ పూర్ణ చంద్రదేవ్ , యాగాటి వెంకట రమణ , సైలాడ భాస్కర రావు , యు.టి.ఎఫ్ నాయకుడు పోలాకి చిన్నారావు,గ్రామస్తులు ,మహిళలు పాల్గొన్నారు.

## వేసవిని దృష్టిలో ఉంచుకొని!..ఏజెన్సీ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి!..

**ఎం.పి.పి.కారం లక్ష్మి,!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్20(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వేసవిని దృష్టిలో ఉంచుకుని ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎం.పి.పి కారం లక్ష్మి,స్పష్టంచేశారు. సోమవారం వరరామచంద్రాపురం,మండలం రాజుపేట,సచివాలయంలో ఏర్పాటుచేసిన మెడికల్ హెల్త్ క్యాంపును,సి.పి.ఎం,పార్టీ బృందం సభ్యులతో కలసిసందర్శించారు. ఈసందర్భంగా మండల ఎం.పి.పి కారం లక్ష్మి,మాట్లాడుతూ ఎండ వేడికి ప్రజలు అల్లాడిపోతున్నారని వడదెబ్బతగిలే అవకాశాలు ఉన్నాయని ఏజెన్సీ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఓ.ఆర్.ఎస్,పాకెట్స్,అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎం.పి.పి,కారం లక్ష్మి,తో పాటుగా సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల నాయకులు సోయం చినబాబు, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, ఎం.పి.టి.సి, పూనెం ప్రదీప్ కుమార్, కమ్మచిచ్చు.సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

## మైలవరంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు...!!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలను మైలవరం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ వద్ద కూటమి కుటుంబ సభ్యులు భారీ కేకును ఏర్పాటు చేసి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు చేత కట్ చేయించారు. ఈ సందర్భంగా బాణసంచాను కాల్చారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద కేకులు కట్ చేసి జై చంద్రబాబు అంటూ హర్షాన్ని వ్యక్తం చేశారు. మైలవరంలో కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి బృహత్తరమైన కార్యక్రమం సీఎం చంద్రబాబు ఆలోచనలలో నుంచి ఉద్భవించిందన్నారు. నేడు సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అన్నక్యాంటీన్లలో భోజనం నిమిత్తం రూ.76 లక్షలను అమ్మ భువనేశ్వరి గారు విరాళంగా ఇచ్చారన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింప చేస్తున్న సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నక్యాంటీన్లో ఆహారాన్ని వడ్డించారు. మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లార్తిలో తాగునీటి కటకట: చర్యలు తీసుకోకుంటే ఆందోళన తప్పదన్న గ్రామస్తులు.....!



**హొళగుంద,ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. గత మూడు వారాలుగా చుక్క నీరు రాక ప్రజలు అల్లాడిపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు నిత్యవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తాగునీటి కోసం ఒక్కో డబ్బాకు రూ.15 చొప్పున వెచ్చించాల్సి వస్తోందని, పేదలు ఈ భారాన్ని మోయలేకపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిని సోమవారం గ్రామస్తులు నిలదీశారు. వినతులు ఇచ్చినా ఫలితం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఊరుమ్మడిగా పోరాటానికి సిద్ధమని గ్రామస్తులు స్పష్టం చేశారు

## బిజ్జం సత్యంరెడ్డి 26 వ వర్ధంతి వేడుకలు



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 20 ప్రజాజ్యోతి** బిజ్జం సత్యనారాయణ రెడ్డి(సత్యం రెడ్డి)26వ వర్ధంతి సందర్బంగా కోవెలకుంట్ల పట్టణంలోని బిజ్జం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మారం భాస్కర్ రెడ్డి బాలిరెడ్డి,,ప్రసాద్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,,, దండే శ్రీను, చక్రధర్,, ఏసన్న సుజిత్ బిజ్జం, హెచ్ఆర్ఎఫ్ చెర్మన్ నంద్యాల జిల్లా ఆకుమళ్ళ ,మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పుష్పగిరిలో అన్నదానం ,,



ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 20 శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా (తదియ) సోమవారం రాత్రి 8 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగుతుంది. పుష్పగిరి గ్రామంలో బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు యాదవ్ అన్నదాన సత్రం నందు ఉదయం 11 గంటల నుండి రాత్రి 1 గంట వరకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు, ప్రతి సంవత్సరం తదియ రోజు భక్తులకు అన్నగారు ఏర్పాటు చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో కొప్పుల కొప్పుల. ఓబులేసు యాదవ్, చీర్ల చెన్నయ్య, రామచంద్రుడు, ప్రతాప్, రామకృష్ణుడు, పాల్గొన్నారు

## ప్రజా వేదికలో ఎస్పీ మానవతా స్పందన

**మహిళా అర్జీలకు వేగవంత పరిష్కారం -- పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు**



**బాపట్ల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల సమస్యల పరిష్కారంలో సున్నితత్వం, మానవతా దృక్పథం కీలకమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 53 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా, ప్రతి అంశాన్ని చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన అర్జీలను ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ వివాదాలు, భార్యాభర్తల మధ్య తలెత్తే సమస్యల విషయంలో ముందుగా సఖీ సెంటర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహనతో పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని సూచించారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడవద్దని స్పష్టం చేశారు. ఇక కార్యక్రమంలో మానవతా కోణం స్పష్టంగా కనిపించింది. వేటపాలెం మండలం అనుమల్లిపేటకు చెందిన దివ్యాంగురాలు మందారపు బసవమ్మ (49), రెండు చేతికర్రల సహాయంతో కష్టపడి కార్యాలయానికి చేరుకున్న విషయం తెలుసుకున్న ఎస్పీ, వెంటనే స్వయంగా ఆమె వద్దకే వెళ్లి సమస్యను వినడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ ఒక సామాన్యురాలి ఇబ్బందిని గుర్తించి స్వయంగా ముందుకు వచ్చిన ఎస్పీ సేవా దృక్పథానికి బసవమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ సి.హెచ్. చంద్రమౌళి, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కత్తిపూడిలో వెన్నా శివ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి వెన్నా శివ భారీ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ను ముందుకు తీసుకెళ్లే దార్శనిక నాయకుడు సీఎం చంద్రబాబు అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. చంద్రబాబుకు దీర్ఘాయుస్సు,మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాబు కృష్ణమూర్తి, కేశంగి జన, సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను, రౌతు శివ, గాబు శివ, జ్యోతుల శివ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేనికోన లో ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలోని అన్న క్యాంటీన్ వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన దూరదృష్టి గల నాయకత్వం, అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం, రాష్ట్ర పురోగతికి చేసిన కృషి గురించి దాట్ల సుబ్బరాజు ప్రసంగిస్తూ ప్రశంసించారు. సాంకేతికత, పారదర్శకత, ప్రజాకల్యాణం అనే లక్ష్యాలతో ముందుకు నడిపిన ఆయన విజన్ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తదుపరి, చంద్రబాబు నాయుడు పేరుమీద ఏర్పాటు చేసిన ఈ అన్న క్యాంటీన్లో పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌరవ ముఖ్య మంత్రి వర్వులు శ్లీ నారాచంద్రబాబు నాయుడు గారి 76 వ జయంతి వేడుకలు



**బనగానపల్లె ఎప్రిల్ = 20 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగో సారి పనిచేస్తున్న నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిలో రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టుబడులు మరియు రోడ్లు భవనాలు శాఖ మాత్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నారా చంద్రబాబు నాయుడు గారి జయంతి సందర్భంగా పిల్లలకు, రోగులకు, బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన వెంట ప్రస్తుత జిల్లా విజిలెన్స్ మానిటింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాల నాగన్న లతోపాటు ఆసుపత్రి సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**పోషణ పక్వడా ద్వారా అవగాహన**

**ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాధా**



**ఎటపాక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాధా అన్నారు. ఎటపాక మండలం గౌరీదేవిపేట అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఐడిపివో అరుణ ఆదేశాల మేరకు రాధ ఆధ్వర్యంలో పోషణ పక్వడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషహారం, పౌష్టికాహారం ఏవిధంగా తీసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణులు, బాలింతలు చిన్నారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చెప్పించుకోవాలన్నారు. ముఖ్యంగా రక్త హీనత లేకుండా జాగ్రత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, రాజేశ్వరి, కృష్ణవేణి, బి.ఆదిలక్ష్మి, నాంచారి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో నూతన మోటర్ ఏర్పాటు

**ప్రజలకు నీటి కష్టాలు రానివ్వం ఎమ్మెల్యే పుట్టా**



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 20** మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ డి. అగ్రహారం గ్రామంలో గత కొద్ది రోజులనుండి గ్రామంలో ప్రజల అవసరాలకు వినియోగించు కునే మోటార్ ప్రతిసారి మరమ్మత్తు లకు గురవుతు ఒడటంతో టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతోకడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్ళగా వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాల దృష్ట్యా వెంటనే దాని స్థానంలో కొత్త మోటర్ ను ఏర్పాటు చేయాలనిఅధికారులను ఆదేశించడంతో పాత మోటార్ స్థానంలో కొత్త మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది నీటి కోసం తాము పడుతున్న ఇబ్బందిని గ్రహించిన ఎమ్మెల్యే పుట్టాసుధాకర్యాదవ్ మా గ్రామంలో నీటి సమస్య లేకుండా చేశారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రామచంద్ర, పుటాల శివ యాదవ్, చెన్నకేశవరెడ్డి, సిద్దారెడ్డి, ఓబుళరెడ్డి, వెంకారెడ్డి, బ్రహ్మ రెడ్డి తధితరులు పాల్గొన్నారు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,